RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 05, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 06 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయి



● పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆందోళన వ్యక్తంచేశారు.

పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇన్నాళ్లు తమకు మిగతా 2లో

## అమెరికా వైమానిక దాడుల్లో ఇరాన్ సైనిక నేతలు మృతి



● ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా భారీ వైమానిక దాడులు చేసింది. మిగతా 2లో

## అబద్ధాలు చెప్పడంలో
# రేవంత్‌కు ఆస్కార్

'పునర్విభజన'తో దక్షిణాదికి లాభమే

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్దాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు.




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌కు అబద్దాలు చెప్పడంలో ఆస్కార్ ఇవ్వొచ్చని అన్నారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలపై చర్యలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ మిగతా 2లో

★ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

★ నూతన హైకోర్టు జోన్--2 భవన నిర్మాణ పనులకు సీజేఐ భూమిపూజ

★ ఈ కార్యక్రమం లాంఛనం కాదు.. రాజ్యాంగ విధి

★ కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు సమాంతరంగా సాగడం సరైనదే

★ తెలంగాణ వచ్చాక దశాబ్ద కలకు కార్యరూపం ఈ భవన నిర్మాణం

★ రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని అభినందించిన సీజేఐ

★ కొత్త హైకోర్టు నిర్మాణం ప్రభుత్వానికి గౌరవప్రదమని వెల్లడి

★ పాల్గొన్న సుప్రీం న్యాయమూర్తులు, హైకోర్టు సీజే జస్టిస్ ఏకే సింగ్

★ దక్షిణ భారతంలోనే ఉన్న ఏకైక సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రం బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.

★ ఈ మేరకు రూ.225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

★ ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న బాసర ఆలయాన్ని సుమారు 60 వేల చదరపు అడుగుల మేరకు విస్తరించనున్నారు.

## బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం
# రేవంత్ రెడ్డి భూమిపూజ

**బాసరలో సీఎం రేవంత్ రెడ్డి మనవడి అక్షరాభ్యాసం పూర్తి**

**అన్ని మతాల ప్రజల దేవాలయం ఈ న్యాయాలయం: సీఎం రేవంత్**

**న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల ఒకే లక్ష్యంతో అది సాధ్యం**

**రూ.225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు**



దక్షిణ భారతంలోనే ఉన్న ఏకైక సరస్వతీ అమ్మవారి పుణ్యక్షేత్రం బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు రూ.225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న బాసర ఆలయాన్ని సుమారు 60 వేల చదరపు అడుగుల మేరకు విస్తరించనున్నారు. కొత్త ఆలయ శిఖరాలు, మండపాలు, మాడవీధులు, ఇతర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పారతో తవ్వి సీఎం చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. మిగతా 2లో

## సింగరేణి నియామకాల జోలికొస్తే తాట తీస్తాం



❄ సింగరేణి సంస్థలో డిపెండెంట్ కార్మికుల నియామకాల జోలికి వస్తే ప్రభుత్వం తాట తీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

❄ కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

❄ జాగృతి కార్యాలయంలో 'సేవ్ సింగరేణి' పేరిట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

సింగరేణి సంస్థలో డిపెండెంట్ కార్మికుల నియామకాల జోలికి వస్తే ప్రభుత్వం తాట తీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని మిగతా 2లో

## దేశంలోనే సక్సెస్‌ఫుల్
# స్టార్టప్ స్టేట్ తెలంగాణ

**ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా తెలంగాణ..**

● తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనం

● బీఆర్ఎస్ హయాంలోనే దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ చిరునామాగా మారింది

● ఏఐ, లైఫ్ సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్ సమ్మేళనంతోనే వృద్ధి




స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌తో దోస్తీ..
# అస్సాం ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ

**ఇది జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరం**

● కాంగ్రెస్ పార్టీ కి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు

● దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు.



కాంగ్రెస్ పార్టీ కి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం అస్సాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోదీ.. దేశ భద్రతపై మిగతా 2లో

## ప్రయివేట్ కంటే అద్భుత సేవలు



⌘ సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను జూన్ 2న ప్రారంభిస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

⌘ వెయ్యి పడకలతో అత్యంత ఆధునికంగా నిర్మించే ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా 50 పడకలను విదేశీయులకు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.

సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను జూన్ 2న ప్రారంభిస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మిగతా 2లో

## ప్రజలకు జవాబుదారిగా పని చేస్తా



❖ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జవాబుదారిగా పని చేస్తానని తెలిపారు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్.

❖ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవాడం ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మిగతా 2లో

➤ రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల విలువైన భారీ భూ కుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు.

➤ ప్రభుత్వ భూమిపై కన్నేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం 373 ఎకరాల భూమిని ఆక్రమించిందన్నారు.

➤ తెలంగాణభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

➤ నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613 (కొత్త సర్వే నంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదేనని గతంలోనే స్పష్టమైందన్నారు.

➤ ఈ భూములను ప్రభుత్వ భూములుగా డిక్లేర్ చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాయగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో వీటిని ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని తెలిపారు.

## కాంగ్రెస్ పెద్దల చెరలో
# 373 ఎకరాలు

**ల్యాండ్ సీలింగ్ చట్టానికి విరుద్ధంగా విక్రయాలు**

**మంత్రి పొంగులేటి కుటుంబ హస్తం**

**బాబు, వైఎస్సార్, కేసీఆర్ కాపాడితే..రేవంతే కబ్జా**




రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల విలువైన భారీ భూ కుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ భూమిపై కన్నేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం 373 ఎకరాల భూమిని ఆక్రమించిందన్నారు. మిగతా 2లో

## బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు..
## 140 కోట్ల మంది ఆకాంక్షల ప్రతినిధి



▶▶ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

▶▶ బీజేపీ ప్రస్థానం, ఆశయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ కార్యకర్తలకు మిగతా 2లో

## యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయి

అమెరికా నుంచి అందిన సైనిక, ఆయుధ సరఫరాను ఆ యుద్ధం కారణంగా తగ్గించి, వాటిని ఇజ్రాయెల్ కు మళ్లిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే అగ్రరాజ్యం నుంచి తమకు వస్తున్న మద్దతు భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉందన్నారు.రష్యా ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడానికి ఇన్నాళ్లు తాము అమెరికా సరఫరా చేసే పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను ఉపయోగించామని జెలెన్స్కీ చెప్పారు. ఇప్పుడు వాటి సరఫరా నిలిచిపోవడంతో యుద్ధంలో తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. తమ ఆయుధ నిల్వలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని జెలెన్స్కీ వాపోయారు. కొద్దికాలంగా అమెరికా మద్దతు తగ్గుతుండటంతో స్వదేశీ డ్రోన్ల తయారీని పెంచామని చెప్పారు. కాగా డ్రోన్‌లు, క్షిపణుల ఉత్పత్తికి అంతరాయం కలిగించడానికి రష్యా తమ ఇంధన నిల్వలను టార్గెట్ చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు.పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడటంతో మిత్ర దేశాల నుంచి కూడా ఎలాంటి సాయం అందట్లేదని జెలెన్స్కీ అన్నారు. మరోవైపు యుద్ధం ముగింపునకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చల్లోనూ పురోగతి కనిపించట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అదే అదునుగా తీసుకొని రష్యా తమపై దాడులను మరింత తీవ్రం చేస్తోందని అన్నారు. పశ్చిమాసియా యుద్ధంవల్ల రష్యా ఆర్థిక ప్రయోజనాలు పొందుతోందని జెలెన్స్కీ ఆరోపించారు. ఇరాన్ హర్మూజ్‌ను మూసివేయడంతో ప్రపంచ దేశాలు మళ్లీ రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్నాయని అన్నారు.దాంతో ఆర్థికంగా లబ్ధి పొందుతున్న మాస్కో తమ సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నదని జెలెన్స్కీ అన్నారు. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్‌లను ఎదుర్కోవడానికి తమ సైనిక నిపుణులు గల్ఫ్ దేశాలకు సాయం చేస్తున్నట్లు జెలెన్స్కీ తెలిపారు. తద్వారా ఆయా దేశాలు తమవద్ద ఉన్న యాంటీ-బాలిస్టిక్ క్షిపణులను తమకు సరఫరా చేసే అవకాశం ఉందని అన్నారు.

## అమెరికా వైమానిక దాడుల్లో ఇరాన్ సైనిక నేతలు మృతి

ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన మిలిటరీ అగ్రనేతలు చాలా మంది మరణించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో ప్రకటన చేశారు.''టెహ్రాన్‌పై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సైన్యాన్ని బలహీనంగా, తెలివితక్కువగా నడిపించిన చాలా మంది ఆ దేశ సైనిక లీడర్లు చాలా మంది హతమయ్యారు" అని ట్రంప్ ప్రకటించారు. దీనికి సంబంధించి కొన్ని వీడియోల్ని కూడా ట్రంప్ విడుదల చేశారు. అయితే, మరణించిన మిలిటరీ లీడర్ల వివరాల్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. అయితే, ట్రంప్ ప్రకటనపై ఇరాన్ నుంచి ఎలాంటి స్పందనా లేదు. మరోవైపు ట్రంప్.. హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్‌కు హెచ్చరిక జారీ చేశారు. 48 గంటల్లోగా జలసంధిని తెరవాలని అల్టిమేటమ్ ఇచ్చారు. లేకుంటే ఇరాన్‌పై విరుచుకుపడుతామని ట్రంప్ అన్నారు. ఈ వార్నింగ్ అనంతరం ఇరాన్‌పై అమెరికా దాడులకు దిగింది. మరోవైపు తమ పైలట్‌ను కాపాడుకునేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఇరాన్‌లో చిక్కుకున్న పైలట్‌ను అమెరికా రక్షించుకుంది. ఇంకోవైపు ఇరాన్ కూడా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా కువైట్‌పై దాడి చేసింది. కువైట్‌లోని షువైఖ్ ఆయిల్ సెక్టార్ కాంప్లెక్స్‌పై ఇరాన్ డ్రోన్లో విరుచుకుపడింది.

## సింగరేణి నియామకాల జోలికొస్తే తాట తీస్తాం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. జాగృతి కార్యాలయంలో 'సేవ్ సింగరేణి' పేరిట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కార్మికుల నియామకాలపై కాదు మీ ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణి కార్మికులకు జరిగిన నష్టాన్ని కొంత పూడ్చేందుకు గత ప్రభుత్వం కొన్ని సడలింపులతో 20 వేల కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలసీపై విచారణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం సింగరేణి సమస్యలు పరిష్కరించకపోతే బొగ్గుబాయి పేరిట ఉద్యమిస్తామని కవిత హెచ్చరించారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు.

## ప్రయివేట్ కంటే అద్భుత సేవలు

దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వెయ్యి పడకలతో అత్యంత ఆధునికంగా నిర్మించే ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా 50 పడకలను విదేశీయులకు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు.కొత్తపేట, అల్వాల్ టిమ్స్ హాస్పిటల్స్ లోనూ ఇలాగే విదేశీయుల కోసం 50 చొప్పున బెడ్స్ కేటాయిస్తామన్నారు. మెడికల్ టూరిజం ద్వారా ప్రభుత్వ వైద్యరంగానికి మరింత ఊతం కల్పించేందుకు ఈ చర్య దోహం చేస్తుందన్నారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం హైదరాబాద్ కు వైద్య సేవల కోసం ఆఫ్రికన్, మిడిల్ ఈస్ట్ కంట్రీస్ నుంచి అనేక మంది రోగులు వస్తున్నారని... అయితే ప్రభుత్వ రంగంలోనూ వారికి వైద్య సేవలు అందించి ఆసుపత్రులను బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ తో పోలిస్తే ఎంతో నిపుణులైన వైద్యులు ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఉన్నారని... ఎంతో క్రిటికల్ సర్జరీలు చేయడంలో వారు సిద్ధహస్తులన్నారు. అందుకే ప్రైవేటు కంటే అద్భుత సేవలు అందిస్తూ విదేశీయులను సైతం ప్రభుత్వ హాస్పిటల్స్ కు ట్రీట్ మెంట్ కోసం వచ్చేలా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.మెడికల్ టూరిజం ద్వారా ప్రభుత్వం ఆదాయం ఆర్జించేందుకు ఎలాంటి చర్యలు తీసుకునాలనే అంశంపై ఓ కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మరోవైపు టిమ్స్ హాస్పిటల్స్ లో అత్యాధునిక వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని అన్నారు. మెరుగైన వైద్య సేవలందించేందుకు గాను సాధారణ వైద్య ఛార్జీలు వసూలు చేసే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. టిమ్స్ హాస్పిటల్స్ లోనూ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్ తరఫున ఇంతవరకు ఒక్క అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కూడా నిర్వహించలేదని... ఇకపై ఏటా నిర్వహించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో రెఫరల్ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఉమ్మడి జిల్లా కేంద్రం పరిధిలోని ఏ హాస్పిటల్ నుంచైనా హైదరాబాద్ కు రోగులను పంపించకుండా... కచ్చితంగా సదరు రెఫరల్ ఆసుపత్రికే రెఫర్ చేసేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఉస్మానియా, గాంధీ తరహాలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోని రెఫరల్ ఆసుపత్రిలోనూ అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులో ఉంచుతామన్నారు.

### బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు..

### 140 కోట్ల మంది ఆకాంక్షల ప్రతినిధి

హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, బీజేపీ ప్రస్థానం, ఆశయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్రహితమే సర్వోపరి' (దేశ ప్రయోజనాలే అత్యున్నతం) అనే సంకల్పంతో పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు ఈ అభినందనలు వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా ప్రత్యేకమైన ట్వీట్ చేసిన అమిత్ షా.. " డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయల (జాతీయవాద) ఆలోచనలు, వైజ్ఞానిక ప్రేరణతో ఏర్పడిన బీజేపీ ఆవిర్భావం కేవలం ఒక రాజకీయ ఘటన మాత్రమే కాదని, అది దేశ పునర్నిర్మాణం కోసం తీసుకున్న ఒక గొప్ప సంకల్పమని అమిత్ షా కొనియాడారు.సమాజంలోని చివరి వరుసలో ఉన్న వ్యక్తి సంక్షేమమే లక్ష్యంగా ప్రారంభమైన ఈ ప్రయాణం, నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే మంత్రంతో సాకారం అవుతుందని ఆయన తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య మూలాలను బలోపేతం చేయడంతో పాటు, తుష్టీకరణ రాజకీయాలకు స్వస్తి పలికి సుపరిపాలన, పారదర్శకతను స్థాపించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం భారత దేశంలో బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా, 140 కోట్ల మంది భారతీయుల కలలకు, ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలిచిందని అమిత్ షా గర్వంగా ప్రకటించారు.

## ప్రజలకు జవాబుదారిగా పని చేస్తా

జవాబుదారిగా పని చేస్తానని తెలిపారు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో సోమవాడం ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లెకు వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రత్యేకంగా తాగునీటి కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు మంత్రి అడ్లూరి.రాష్ట్రంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటిల్లో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పల్లెపల్లెకు వచ్చి ప్రజల సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. తొలుత ఎండపల్లి పైలట్ ప్రాజెక్ట్ కింద మంగళవారం ఎండపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయతీ వద్ద సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారులు గ్రామంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి ఎటువంటి ఆంక్షలు లేకుండా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. అలాగే రాబోయే రెండు నెలలు మండే ఎండల వల్ల గ్రామాల్లో ఏర్పడే మంచి నీటి కొరత పై అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలన్నారు.మంచినీటి కొరత తీర్చడానికి నిధుల కొరతలేదని.. బోర్ వెల్స్, పైప్ లైన్లు, కరెంట్ మోటర్లు ఏర్పాటు చేసి మంచి నీటి కొరత రాకుండా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ధర్మపురి నియోజకవర్గానికి మంచినీరు కొరత నివారణకు సరిపడే నిధులను రాబట్టుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

# బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారువేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ పనులు ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక బాసర ఆలయానికి మంచి రోజులు వచ్చాయని వేద పండితులు ఈ సందర్భంగా సీఎం ఆశీర్వదించారు. బాసర అమ్మవారు సీఎం రేవంత్ రెడ్డిని తన కుమారుడు రూపంలో ఆశీర్వదించిందని పేద పండితులు అభిప్రాయపడ్డారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు జీ నగేష్ , శాసనసభ్యులు రామారావు పటేల్ మహేశ్వర్ రెడ్డి, బుజ్జి పటేల్ కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీహరి రావు ఇంద్రకరణ్ రెడ్డి నారాయణ రావు పటేల్, గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బాసర పర్యటన మొదలైంది. ముందుగా బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం రేవంత్ రెడ్డి దంపతులు తమ మనవడు రియాన్ష్ అలియాస్ రుద్ర దేవ్‌కు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్ ముఖ్యమంత్రి మనుమడికి పలక బలపం తో అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు దీవెనలు అందించారు. కుమార్తె నైమిశా రెడ్డి దంపతులు సహ మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జు పటేల్ తదితరులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.హైకోర్టు జోన్--2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్. చిత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్‌సింగ్.రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు ఒకే లక్ష్యంతో పనిచేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నిర్మించే నూతన హైకోర్టు జోన్--2 భవన నిర్మాణ పనులకు ఆదివారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్వీ భట్టి, జస్టిస్ అలోక్ అరాధే, హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్‌తో కలిసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం సీజేఐ మాట్లాడారు. ఈ కార్యక్రమం లాంఛనం కాదని.. రాజ్యాంగ విధి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దశాబ్ద కల కార్యరూపం దాలుస్తోందని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వ సహకారం అభినందనీయమన్నారు. మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి..: 'న్యాయవ్యవస్థలో నా సుదీర్ఘ వృత్తి జీవితంలో నేను ఒకటి నమ్ముతాను. ప్రతి కార్యానికి మూడు దశలు ఉంటాయి. ప్రారంభం ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది. మధ్యభాగం పట్టుదలను ప్రదర్శిస్తుంది. ముగింపు వాగ్దానం నెరవేరిందా లేదా అనేది తెలియజేస్తుంది. ప్రజలంతా న్యాయపీఠం, చిహ్నం, కార్యకలాపాలను మాత్రమే చూస్తారు. అదే మనకు కనిపించే న్యాయవ్యవస్థ. కానీ ప్రతి కోర్టు గది వెనుక దాన్ని నడిపించే ఓ ప్రపంచం ఉంటుంది. అక్కడే న్యాయమూర్తులు నివసిస్తారు.. శిక్షణ పొందుతారు.. తీర్పులు భద్రపరుస్తారు.. ఈరోజు దానికి మనం పునాది వేస్తున్నాం. మనం ఇక్కడికి రావడం లాంఛనం కాదు.. రాజ్యాంగ విధి. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలన్న సూత్రాన్ని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. ప్రతి రాష్ట్రంలో ఓ హైకోర్టు ఏర్పాటు చట్టపరమైన అవసరమే కాకుండా గణతంత్ర రాజ్య నిబద్ధతగా ఎప్పుడూ భావిస్తాను. అలాంటి నిబద్ధతకు.. అందుకు ఆధారమైన మౌలిక సదుపాయాలు ఉన్నంత వరకే అర్థం ఉంటుంది. అది లేకుంటే కేవలం కాగితాల్లోనే మిగిలిపోతుంది. తెలంగాణలో అది నిర్దిష్ట రూపాన్ని సంతరించుకుంటోంది. జోన్--1లో పనులు చురుగ్గా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ భవనాలు ఓపక్క రూపుదిద్దుకుంటుండగానే జోన్--2 మొదలవుతోంది. న్యాయవ్యవస్థ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. అది సరైనదే. ప్రస్తుత భవనం చారిత్రాక కట్టడం అయినప్పటికీ ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదు. రాబోయే వందేళ్ల అవసరాలు తీర్చే మౌలిక సదుపాయాలను కల్పించడం ఓ లక్ష్యం మాత్రమే కాదు.. తప్పనిసరి. కోర్టు గదులతోపాటు జోన్--2 కూడా అంతే ముఖ్యం. చెట్టులో మనకు కొమ్మలు, ఎత్తు మాత్రమే కనిపిస్తాయి. కానీ తుపాను వచ్చినప్పుడు వేర్లు మాత్రమే దాన్ని కాపాడతాయి. జోన్--2 న్యాయవ్యవస్థకు వేర్లలాంటిది'అని పేర్కొన్నారు. 'హైకోర్టు రోజువారీ కార్యకలాపాలు తన నియంత్రణలో లేని ఏర్పాట్లపై ఆధారపడి ఉంటుంది. ఈ 100 ఎకరాల ప్రాంగణం ఆ పరిస్థితిని మారుస్తుంది. సంస్థాగత స్వయం సమృద్ధిని సిద్ధాంతం నుంచి ఆచరణలోకి తీసుకొచ్చినప్పుడు అది ఇలానే కనిపిస్తుంది. ఇక్కడ నిర్మించబోయే ఆడిటోరియంలో న్యాయవ్యవస్థకు శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించడం శుభ పరిణామం. సెంట్రల్ రికార్డ్ రూమ్.. తీర్పులను భద్రపర్చడం అత్యంత ప్రాధాన్యం. ప్రస్తుత హైకోర్టులో 2009లో చోటుచేసుకున్న ఓ అగ్నిప్రమాదం కొత్త భవన నిర్మాణానికి బీజం వేసింది. ఫుల్ కోర్టు ఆమోదం, హైకోర్టు చీఫ్ జస్టిస్‌ల ప్రస్తావనతో దశాబ్దం తర్వాత కార్యరూపం దాల్చింది. తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలు న్యాయ వ్యవస్థకు సదుపాయాల కల్పనకు ముందు వస్తున్నాయి. అత్యంత అవశ్యకం అని గుర్తిస్తున్నాయి. ఇది గొప్ప విషయం. రూ. 2,583 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వ సహకారాన్ని అభినందిస్తున్నా. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ ఒకే లక్ష్యంతో పనిచేస్తే రాజ్యాంగం నిజంగా సజీవంగా నిలుస్తుంది. ఇక్కడి నుంచి తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్తుకు మార్గదర్శకం కావాలి'అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'ఇదో ప్రత్యేకమైన రోజు. మన దేశంలో దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్ప విషయం. కానీ న్యాయం కోసం ఓ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడమంటే అన్ని మతాల ప్రజల కోసం ఓ పవిత్ర స్థలాన్ని నిర్మించినట్లే. మన ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర ఆధారితంగా, గౌరవంగా పనిచేస్తాయి. సామాన్య పౌరుడికి కోర్టు ఓ చివరి ఆశ. తెలంగాణ కోసం కొత్త హైకోర్టు నిర్మాణాన్ని ప్రారంభించడం మా ప్రభుత్వానికో గొప్ప అవకాశం. ఈ భవనం సమాజానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. రాబోయే వందేళ్లపాటు పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వేదికగా సేవలందిస్తుంది. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతి బింబం. వ్యవస్థలు పరస్పర గౌరవంతో, సహకారంతో పనిచేయాలి. ఈ భవనం దేశంలోని అతిపెద్ద హైకోర్టు సముదాయాల్లో ఒకటి మాత్రమే కాదు.. అత్యాధునిక, మౌలికవసతుల ప్రమాణంగా ప్రఖ్యాతి చెందుతుంది. అందుకే ప్రభుత్వం ఏర్పడగానే రాజేంద్రనగర్‌లో 100 ఎకరాల భూమిని కేటాయించాం.

# కాంగ్రెస్ పెద్దల చెరలో 373 ఎకరాలు

తెలంగాణభవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613 (కొత్త సర్వే నంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదేనని గతంలోనే స్పష్టమైందన్నారు. ఈ భూములను ప్రభుత్వ భూములుగా డిక్లేర్ చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాయగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో వీటిని ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని తెలిపారు.2022 అక్టోబర్ 13న హైకోర్టు సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ కూడా ఈ భూముల క్రయవిక్రయాలు చెల్లవని స్పష్టం చేశాయని వివరించారు. విక్రయాల్లో పాల్గొన్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించిందన్నారు. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టులో జస్టిస్ పంకజ్‌మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం ముందు ఈనెల 7న విచారణకు ఉందని తెలిపారు. సుప్రీంకోర్టులో ఎలాంటి స్టే లేదని, కాబట్టి హైకోర్టు తీర్పే అమల్లో ఉందని చెప్పారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలు ఉండే అవకాశం లేదని, అయినా శివరాజ్ బహదూర్ 2016లో ఈ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించాడని ఆరోపించారు. సెక్షన్ 8, 17 ప్రకారం డిక్లరేషన్ లేకుండా విక్రయం చెల్లదని, సెక్షన్ 22ఏ కింద ఈ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని కందుకూరు ఆర్డీఓ స్పష్టం చేశారని చెప్పారు. ఈ భూముల్లో సుమారు 600 మంది పేద రైతులు తాతముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం వారిని భూముల్లోకి రానివ్వకుండా బౌన్సర్లు, రౌడీలను పెట్టి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. మహిళా రైతులు కౌసల్య, మమతలను బెదిరిస్తూ, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు ఆఫర్ చేసి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని చెప్పారు. ఈ కబ్జాల వెనుక సాక్షాత్తూ మంత్రి పొంగులేటి కుటుంబం ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. శిల్పా ఇన్ఫ్రా, శిల్పా రాఘవ ఎల్ఎల్పీ, ఎక్యూ నైస్కవర్ రియల్టర్స్ వంటి సంస్థల్లో మంత్రి కుమారుడు హర్షారెడ్డి తదితరులు డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. కోహినూర్ గ్రూప్, శిల్పా ఇన్ఫ్రా, మెగా కంపెనీ పేర్లతో బోర్డులు మారుస్తూ భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. 'చెరువులను కాపాడుతున్నానని చెప్పే సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ఆక్రమణలు కనిపించవా? ప్రతిపక్షాలపై సిట్‌లు వేస్తారు కానీ ఇక్కడ ఎందుకు స్పందించరు'అని ప్రశ్నించారు. తక్షణమే హైడ్రా ద్వారా అక్రమ కాంపౌండ్ వాల్‌ను కూల్చాలని, ఆక్రమణదారులను అరెస్ట్ చేయాలని, రైతులను తిరిగి భూముల్లోకి అనుమతించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రేపు ఉదయం వరకు హైడ్రా కమిషనర్ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి నాదర్‌గుల్‌కు వెళ్లి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాదర్‌గుల్‌లోని విలువైన భూములపై ప్ర భుత్వ పెద్దల కన్ను పడిందని, హైదరాబాద్ నడిబొడ్డున 7 వేల కోట్ల ల్యాండ్ స్కామ్‌కు తెరలేపారని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. రక్షకులే భక్షకులుగా మారి గద్దల్లా తన్నుకుపోతున్నారని, స్వయంగా రెవెన్యూ శాఖ మంత్రి కుమారుడే విలువైన భూములను చెరబడుతున్నారని, గుట్టలను సైతం మింగేస్తున్నారని, చెరువును కబ్జాపెడుతున్నారని ఆధారాలతో బయటపెట్టారు.కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత దళితులు, బలహీన వర్గాల భూములను అధికార పార్టీ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దండుకుంటున్నారని నిప్పులు చెరిగారు. ఓవైపు ఎస్సీ, ఎస్టీలకు పట్టాల పేరిట భూసేకరణ చేయడం, మరోవైపు పారిశ్రామికవేత్తల ముసుగులో, ఇంకోవైపు కబ్జాల రూపంలో కాంగ్రెస్ సర్కార్ అనేక భూ కుంభకోణాలకు పాల్పడుతున్నదని విరుచుకుపడ్డారు. నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613 (కొత్త సర్వే నంబర్ 119) లో ఉన్న 373 ఎకరాల్లో రూ.7 వేల కోట్ల భారీ సామ్ జరుగుతున్నదని, దీని వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని చెప్పారు. నాదర్‌గుల్‌లోని 373 ఎకరాల భూములపై చాలా ఏండ్లుగా పోరాటం జరుగుతున్నదని, ఆ భూములు తనవేనని, నిజాం నుంచి తనకు సంక్రమించినట్టు శివరాజ్ బహదూర్ అనే వ్యక్తి క్లెయిమ్ చేయగా, దానిపై కోర్టులోనూ అనేక వివాదాలు నడిచాయని హరీశ్‌రావు గుర్తుచేశారు. 2005లోనే అప్పటి ఆర్డీవో అది ప్రభుత్వ భూమని స్పష్టంచేశాని చెప్పారు.

# దేశంలోనే సక్సెస్‌ఫుల్ స్టార్టప్ స్టేట్ తెలంగాణ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రతిష్ఠాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో నిర్వహించిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనమన్నారు. తాము అవకాశాల కోసం ఎదురుచూడలేదని.. వాటిని అందిపుచ్చుకునేందుకు అద్భుతమైన పాలసీలను తయారు చేశామని తెలిపారు. తద్వారా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించి వృద్ధిని సాధించామని పేర్కొన్నారు. 2027లో భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధమవుతున్న వేళ, కేవలం పదేళ్లలోనే తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతి గర్వకారణమని అన్నారు.రాష్ట్రాలే దేశాభివృద్ధికి ఇంజన్లు అన్న ప్రాథమిక విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. భారతదేశం 28 ఇంజిన్లు కలిగిన ఒక ఫార్ములా 1 రేసింగ్ కార్ లాంటిదన్నారు. 2014 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణ సాంకేతిక రంగం సాధించిన గణాంకాలను కేటీఆర్ వివరించారు. ఐటీ ఎగుమతులు రూ.57వేల కోట్ల నుండి రూ.2.72 లక్షల కోట్లకు పెరిగాయని.. ఐటీ ఉద్యోగాల సంఖ్య 3.23 లక్షల నుండి దాదాపు 10 లక్షలకు చేరుకున్నదని తెలిపారు. ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయాలు, పటిష్టమైన ఎకో సిస్టమ్ కారణంగానే హైదరాబాద్ గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చెప్పారు. హైదరాబాద్‌లో అమెజాన్ ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందని, గూగుల్, ఆపిల్, మెటా, సేల్స్ ఫోర్స్, ఉబర్, మైక్రాన్ టెక్నాలజీ వంటి సంస్థలు తమ కీలక కార్యకలాపాలను ఇక్కడ నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు చిరునామా తెలంగాణ మారిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన 'కాళేశ్వరం' ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని వివరించారు.భారతదేశంలో అత్యంత విజయవంతమైన 'స్టార్టప్ స్టేట్'తెలంగాణ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు అన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనమని చెప్పారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రతిష్ఠాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌తో దోస్తీ.. అస్సాం ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ

ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ పాటే పాడిందని ఆరోపించారు.కాంగ్రెస్, పాకిస్థాన్ సంబంధం ఇప్పటిది కాదని, ఎప్పటి నుంచో సాగుతున్నదని, ఇది జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమని ప్రధాని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో పవన్ ఖేరా, గువాహటిలో గౌరవ్ గొగోయ్ రెండు వేర్వేరు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు తాము గుర్తించామని విమర్శించారు.అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించిందని, ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదని, ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెప్పారని ప్రధాని తెలిపారు. ఆదివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో పాకిస్థాన్ జోక్యం స్పష్టంగా వెల్లడైందని అన్నారు.ఇదిలావుంటే అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు మూడు దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దాంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు కేసు నమోదు చేయొచ్చని, ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేందుకే ఇలాంటి విమర్శలు చేశారని హిమాంత కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు.పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 'మహా జంగిల్‌రాజ్'ను నడిపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాష్ట్రంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు అధికార పార్టీ సృష్టించిన భయానికి, బీజేపీ ఇస్తున్న భరోసాకు మధ్య జరుగుతున్నాయని తేల్చిచెప్పారు. ఆదివారం ఉత్తర బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. మాల్దా జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులపై అల్లరి మూకలు దౌర్జన్యానికి దిగి, నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. చొరబాటుదార్లను ఇక్కడి పాలకులు ఓటు బ్యాంకుగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ ప్రోద్బలంతోనే పొరుగుదేశం నుంచి జనం అక్రమంగా వలస వస్తున్నారని, దాంతో స్థానికంగాజనాభా నిష్పత్తిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. చొరబాటుదార్ల వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జ్యుడీషియల్ అధికారులకు కూడా రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ అరాచక ప్రభుత్వం ప్రజలను కాపాడుతుందన్న విశ్వాసం లేదని తేల్చిచెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ మహా జంగిల్‌రాజ్‌కు మాల్దా ఘటనే నిదర్శనమని పేర్కొన్నారు.

# అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్

నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు. అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి. డంప్ యార్డుకు బీజేపీ వ్యతిరేకం కాదు.. ప్రజలకు దూరంగా ఉన్న దగ్గర నిర్మించాలి. హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ గురించి సీఎంకు తెలిసే మాట్లాడాడు. ఓసారి డంపింగ్ యార్డ్ నిర్మాణ స్థలాన్ని సీఎం పరిశీలించాలి లేదా నివేదిక తెప్పించుకోవాలి. లాఠీ దెబ్బలు అయినా తింటాం కానీ హుజురాబాద్‌లో డంప్ యార్డును అడ్డు కుంటాం.బీహార్, మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం. కేరళంలో కూడా అదే పరిస్థితి ఉంటుంది. ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు కావడం లేదు. నిరుద్యోగ భృతి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడం లేదు. హామీలు అమలవుతున్నాయని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా లేదంటే సీఎం రాజీనామా చేయాలి. ఢిల్లీకి పోయి డబ్బు మూటలు స్పెషల్ ఫ్లైట్‌లలో ఇచ్చారు. కేరళ మీడియా వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు గురించి తెలుసుకోవాలి. ఆరు గ్యారంటీలపై చర్చకు సవాలు చేస్తున్నా.. నా సవాలుకు సీఎం సిద్ధమా?' అని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు లాభమే తప్ప, నష్టం ఉండబోదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పునర్విభజనలో భాగంగా 50 శాతం సీట్లను పెంచితే దక్షిణాదికి తీవ్రనష్టం జరుగుతుందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి, జాతీయవాదం మచ్చుకైనా కనిపించడం లేదని, రేవంత్‌రెడ్డి వాఖ్యలను దేశభక్తి ఉన్న జాతీయవాదులెవరూ జీర్ణించుకోలేరని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అబద్ధాల పునాదులపైన పాలన చేస్తున్నారని, ఆరు గ్యారంటీల అమలుపై ప్రజల దృష్టి మళ్లించేందుకు రోజుకో కొత్త అంశాన్ని తెరమీదకు తెస్తూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఆయన తన రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఉత్తరాదికి లాభం, దక్షిణాదికి నష్టమని మాట్లాడుతూ దేశాన్ని ముక్కలు చేయాలని కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కొత్త డ్రామాలాడుతున్నారని, ఇంకెన్నాళ్లు ప్రాంతీయ అసమానతల పేరు చెప్పి చలికాచుకుంటారని విమర్శించారు. తమిళనాడులో ప్రజలు కాంగ్రెస్‌ను ఎన్నడో మరిచిపోయారని, కేరళంలో కాంగ్రెస్ కూటమికి ఘోర పరాజయం తప్పదని, పుదుచ్చేరిలోనూ అదే పరిస్థితి ఉందని చెప్పారు. బెంగాల్, అసోం రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మహిళలంటే ద్వేషమని, అందుకే 33శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఎన్డీయే ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు.టీ20 ప్రపంచకప్‌లో శాంసన్ కనబరిచిన అద్భుతమైన ఆటతీరును ఆయన కొనియాడారు. కేరళ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, కీలకమైన నాకౌట్ మ్యాచ్‌లలో శాంసన్ చూపిన ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పట్టుదల అమోఘమని అన్నారు. జట్టుకు అవసరమైనప్పుడు అత్యుత్తమ ప్రదర్శన చేసేవాడే నిజమైన ఆటగాడని ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం క్రికెట్ సీజన్ నడుస్తోంది. కేరళ ప్రజలు కూడా సంజూ శాంసన్ ప్రదర్శన నుంచి నేర్చుకోవాలి. ప్రపంచకప్‌లో శాంసన్ ఆటతీరును మనం చూశాం. టోర్నమెంట్‌లో కీలకమైన నాకౌట్ దశ వచ్చినప్పుడు, అతని ప్రదర్శన అకస్మాత్తుగా శిఖర స్థాయికి చేరింది.

## శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో అన్నదానం

### అన్నదాన ప్రభువు పల్లె శ్రీనివాస్ గౌడ్



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 6:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో5వసోమవారం రోజు గౌ డ సంఘం పెద్దలు దాతల సహకారంతో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి శివభక్తుడు సుంకరి రఘునాథ్ గౌడ్ ఈసోమవారం అన్నదాన ప్రభువు పల్లె శ్రీ నివాస్ గౌడ్ సహకారంతో ముందుగా కంఠమహేశ్వరస్వామికి శివలింగానికి ప్రత్యేకపూజలు చేసిన గౌడ సం ఘం పెద్దలు శివభక్తులు



అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించారు భక్తులకు దగ్గర ఉండి అన్న ప్రసా దం వట్టించిన భక్తులు నూకం రాజు ముదిరాజ్ ఎన్నుదుల మహేష్ అన్నదాన కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తంగడిపల్లి నరేందర్ గౌడ్ అంతటిరాజు గౌడ్ వెదిరె రమణా రెడ్డి వైయస్సార్ మాధగోని జంగ య్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ శివభక్తుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ఎన్నుదుల సురేష్ మాడుగుల యాద య్యగౌడ్ సుంకరి జంగయ్యగౌడ్ మద్ది బాషా కొంకణి మురళి భక్తులు తదితరులుపాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం పనిచేయాలి


### అలిండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు



మొయినాబాద్ (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 6:మొయినాబాద్ పట్టణ కేంద్రం ఆదివారం అలిండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల కమిటీ అధ్యక్షులు కమ్మదనం నర్సింహా, ఉపాధ్యక్షులు ఏర్పుల దయాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మొయినాబాద్ మండల అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు పాల్గొని మాట్లాడుతూ ముందుగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ దళితుల ధ్రువతార బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు,దళిత అగ్రగణ్య రాజకీయవేత్త. 'బాబూజీ'గా పిలవబడే ఆయన, 1946 నుండి సుమారు 30 ఏళ్లపాటు కేంద్ర మంత్రిగా, 1977–79 మధ్య ఉప ప్రధానిగా పనిచేశారు దళితుల హక్కుల కోసం పోరాడుతూ, హరిత విప్లవం మరియు 1971 యుద్ధ సమయంలో కీలక పాత్ర పోషించిన గొప్ప పరిపాలనాదక్షుడు.అన్నారు ఏప్రిల్ 5, 1908 న బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లా చంద్వా గ్రామంలో జన్మించారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించారు.స్వాతంత్ర్య మహాత్మా గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని,1940లో సత్యాగ్రహం కోసం జైలుకు వెళ్లారు. అన్నారు దళితుల సమానత్వం కోసం 1935లో 'ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపనలో కీలక పాత్ర పోషించారు.రాజకీయ ప్రస్థానం:936 నుండి 1986 వరకు సుమారు 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా (ఎంపీ) గా పనిచేసి రికార్డ్ సృష్టించారన్నారు ఈ కార్యక్రమం లో సజ్జన్ పల్లి గ్రామ వార్డు సభ్యులు కత్తుల కృష్ణ, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శి పాన్నగారి యాదగిరి,మొయినాబాద్ మండల మహనీయుల ఉత్సవాల కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రాల భాస్కర్,అలిండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల మాజీ ఉపాధ్యక్షులు మనుక ప్రవీణ్,సీపీఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కోడి జుట్టు శ్రీనివాస్,రజక సంఘం మొయినాబాద్ మండల సినియర్, చాకలి శ్రీనివాస్, మహనీయులు ఉత్సవాల కార్యదర్శి డి. కృష్ణ రావు, పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ మూడేళ్ల సభకు ఖమ్మం నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

### భట్టి పాదయాత్ర తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మకం:నూతి సత్యనారాయణ గౌడ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఆ సభకు హాజరయ్యేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కూడా శ్రేణులతో కలిసి సభకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, 2023 మార్చి 16న ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. 108 రోజుల పాటు 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా 1362 కిలోమీటర్ల మేర మండుటెండలోనూ, అకాల వర్షాల మధ్యనూ భట్టి విక్రమార్క సాగించిన ఈ పాదయాత్ర ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ఆరోగ్యం క్షీణించినా లెక్కచేయకుండా, అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో భట్టి చూపిన దీక్ష, పోరాటస్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు.అలాగే ఈ పాదయాత్ర 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరి పోసిందన్నారు. ఒక సైనికుడు యుద్ధరంగంలోకి దిగిన ధైర్యంతో భట్టి విక్రమార్క ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్‌కు మళ్లీ ప్రజా మద్దతు తెచ్చిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఈ సభ కూడా అదే పోరాట స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసే వేదికగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, భానోత్ బాలాజీ నాయక్, కోసూరి శ్రీనివాస్, నూతి వెంకటేశ్వరరావు, మూడుముంతల గంగరాజు యాదవ్, బాబు జానీ, గజ్జి సూర్యనారాయణ, గుమ్మా రోశయ్య, వేల్పుల మురళి, శేఖర్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బోయిన వేణు, రాజీవ్ గాంధీ, గోపాల రావు, పెరుగు ప్రసాద్, పోతురాజు సురేష్, ప్రసాద్, కేతేపల్లి నాగేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, రాము, కోటేశ్వర రావు, కృష్ణారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06,( నేటి శుభోదయ),సోమవారం జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.మొదటగా ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న చికిత్స, వైద్య సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఔట్‌పేషెంట్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక వృద్ధుడు తనకు ఎవరూ లేరని, ప్రమాదంలో కాలు కోల్పోయినట్లు తెలియజేస్తూ సహాయం కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ వృద్ధుడి పూర్తి వివరాలు సేకరించి, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇన్‌పేషెంట్ విభాగంలో వడదెబ్బ కేసులు నమోదవుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలలో భాగంగా మండల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇప్పటికే ఆలస్యమైనందుకు కారణాలు అడిగి తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఆసుపత్రి లో ఔషధ నిల్వ గదిని సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన ఔషధాల వివరాలు మరియు



వాస్తవ నిల్వలను సరిపోల్చి పరిశీలించారు. ఔషధాల నిల్వలు సరిపడా ఉన్నాయా లేదా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న మందులు ఎంతో విలువైనవి అని , వాటిని పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని, బహిరంగ మార్కెట్లో విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను కూడా తనిఖీ చేసిన కలెక్టర్, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు, వారి బాధ్యతలు, సేవల సమయపాలనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే ముఖ్య కేంద్రాలని, ఇక్కడ అందించే సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రోగులకు సమయానుకూలంగా సేవలు అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన అన్ని ఔషధాలు, వైద్య పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.వేసవి కాలంలో వడదెబ్బలు, నీరసం వంటి సమస్యలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని,ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### : హెచ్ ఎం గుడిపూడి శ్రీనివాస్ రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందజేయబడతాయని అందువలన బడి వయసు గల పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని నెమలి పూరితండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి గాను బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నుండి ప్రారంభించి వారం రోజులు పాటు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం మూడు జతల యూనిఫామ్స్, రెండు జతల బూట్లు, బెల్టు, టై, నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ,అల్పాహారం లాంటి అనేక సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. అదే విధంగా నాణ్యమైన విద్య, ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తారని, ప్రతి నెల మూడవ శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూనావత్ వెంకన్న ,అజ్మీర రాము ,అంగన్వాడి టీచర్స్ పద్మ, కవిత, సరస్వతి విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ మార్చ్ మూడేళ్ల సభకు ఖమ్మం నుంచి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

### భట్టి పాదయాత్ర తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మకం:నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, ఆ సభకు హాజరయ్యేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కూడా శ్రేణులతో కలిసి సభకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, 2023 మార్చి 16న ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. 108 రోజుల పాటు 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా 1362 కిలోమీటర్ల మేర మండుటెండలోనూ, అకాల వర్షాల మధ్యనూ భట్టి విక్రమార్క సాగించిన ఈ పాదయాత్ర ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ఆరోగ్యం క్షీణించినా లెక్కచేయకుండా, అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో భట్టి చూపిన దీక్ష, పోరాటస్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు.అలాగే ఈ పాదయాత్ర 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరి పోసిందన్నారు. ఒక సైనికుడు యుద్ధరంగంలోకి దిగిన ధైర్యంతో భట్టి విక్రమార్క ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్‌కు మళ్లీ ప్రజా మద్దతు తెచ్చిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఈ సభ కూడా అదే పోరాట స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసే వేదికగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ కమిటి జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, భానోత్ బాలాజీ నాయక్, కోసూరి శ్రీనివాస్, నూతి వెంకటేశ్వరరావు, మూడుముంతల గంగరాజు యాదవ్, బాబు జానీ, గజ్జి సూర్యనారాయణ, గుమ్మా రోశయ్య, వేల్పుల మురళి, శేఖర్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బోయిన వేణు, రాజీవ్ గాంధీ, గోపాల రావు, పెరుగు ప్రసాద్, పోతురాజు సురేష్, ప్రసాద్, కేతేపల్లి నాగేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, రాము, కోటేశ్వర రావు, కృష్ణారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి

### : వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె)



కల్లూరు, నేటి శుభోదయ ::: కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన పార్టీ ప్రెస్ మీట్‌తో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ 18వ వార్డ్ కౌన్సిలర్ పెడకంటి కృష్ణయ్య (ఆర్.కె) సోమవారం సబ్ కలెక్టర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా సేవలకు కేటాయించిన మున్సిపల్ కార్యాలయాన్ని రాజకీయ కార్యకలాపాలకు వేదికగా ఉపయోగించడం గురించి అభ్యంతరం వ్యక్తం చేశారు. మార్చి 31, 2026న సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం బాధాకరమని తెలిపారు. మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యే ఫోటోలు మాత్రమే ఏర్పాటు చేసి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫోటోలు లేకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే కార్యక్రమాల్లో నిష్పాక్షికతగా ఉండాల్సిన అవసరం ఉందని, అయితే ఇటువంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు ప్రజల్లో తప్పుడు సంకేతం తీసుకెళ్లే ప్రమాదం ఉందని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని సబ్ కలెక్టర్‌ను కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### – ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామానికి చెందిన కే.



నరేందర్ ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 58 ప్రకారం ఎస్సీ కాలనీ లో ఇండ్ల స్థలం క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని, స్థలం పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మల్లారం గ్రామానికి చెందిన జి. దేవిశ్రీ, సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 548 లో తమ అత్తమామకు భూమి ఉందని, అత్తమామల మరణాంతరం తన భర్త కూడా మరణించారని, ఆ భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, తమ భర్తకు రావలసిన నష్టపరిహారం తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ జి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం బద్రుతండ, ఒంటి గుడిసె గ్రామ ప్రజలు గ్రామ పరిధిలో గుట్టల నుండి అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలిపివేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, భూగర్భ శాఖ సహాయ సంచాలకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ

### – శంకుస్థాపన చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి

### – కైకొండాయిగూడెంలో ఆధ్యాత్మిక కోలాహలం



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం ఒకటో డివిజన్ కైకొండాయి గూడెంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.

– శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు ప్రముఖ వేద పండితుడు బాదంపూడి రామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర క్రతువులను వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని, ఈ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పురోహితులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగటి శ్రీను, నాగటి ఉపేందర్, తుళ్లూరి మాధవరావు

– కోటేశ్వరి దంపతులు, మద్దినేని ప్రసాద్, ఆళ్ల రమేష్, గద్దల నాగేశ్వరరావు, గద్దల చిన్నప్ప, తుళ్లూరి కృష్ణయ్య, కొల్లు వెంకటేశ్వర్లు, పందుల తిరుపతిరావు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాద వితరణ జరిగింది.

## ప్రజలకు అందించిన నిర్విరామ సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– మార్చి మాసంలో (8) మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్చి నెలలో పదవీ విరమణ పొందిన (8) మంది ఉద్యోగుల కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొని ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఖమ్మం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. అరుణ్ కుమార్, మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన బి. జయదాస్, జిల్లా వైద్య



ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిపిఎంఓగా పని చేసిన ఎండి. అఫ్జల్ మియా, ఎంపిహెచ్ఈఓ గా పనిచేసిన ఎంవి. నరసింహా రావు, ట్రైబల్ శాఖ పరిధిలో హెచ్ పిగా పని చేసిన ఎస్.కే. ఆసిఫ్ మియా, హౌసింగ్ శాఖ కొణిజెర్ల ఏఈ గా పని చేసిన ఐ. ఉమేశ్వర్, రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మ్యాన్ గా పనిచేసిన డి. అమృతమ్మ, ఎస్సి సంక్షేమ శాఖ పరిధిలో ఓఎస్ గా పని చేసిన డి. ఎలిశమ్మ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు నిర్విరామంగా అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో ఘనంగా బీజేపీ జెండా ఆవిష్కరణ

**–దేశంలోనే అతిపెద్ద పార్టీ గా అవతరించిన బీజేపీ**

**–బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన 43వ బూత్ అధ్యక్షులు సి ఎచ్, రాము**



నేటిశుభోదయ: తలకొండపల్లి(ఏప్రిల్ 6):దేశంలోనే అతిపెద్ద పార్టీ గా అవతరించిన బీజేపీ కమలం పార్టీ కి 47 ఏళ్లు బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన 43వ బూత్ అధ్యక్షులు సి ఎచ్,రాము రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ 47 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెల్జాల్ భారతీయ జనతా పార్టీ 43వ బూత్ అధ్యక్షుడు సి ఎచ్ రాము జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. దేశసేవ,దేశాభివృద్ధే ధ్యేయంగా, ప్రజాసేవే లక్ష్యంగా ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ..నేడు కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచింది.సిద్ధాంతం సేవ సమర్పణ అనే మార్గదర్శకాలతో ముందుకు సాగుతూ,దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది."సబ్కా సాథ్,సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే మహత్తర సంకల్పంతో,గ్రామం నుంచి దేశం వరకు ప్రతి భారతీయుడి జీవితంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో అభివృద్ధి,పారదర్శకత,సుస్థిరతకు కట్టుబడి పనిచేస్తోంది.ఈ సందర్భంగా పార్టీ స్థాపకులు, నాయకులు,మరియు అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు



తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్జాల్ బీజేపీ 43వ బూత్ సభ్యులు,రాఘవేందర్ గౌడ్,సుదర్శన్ ముదిరాజ్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,మల్లేష్ గౌడ్,సాదక్ అలీ,లక్ష్మి నారాయణ,నరేష్, గోవర్ధన్ గౌడ్, పాండ్, యాదగిరి,గుంత రవి,ఆంజనేయులు గౌడ్,సిహెచ్ శ్రీను,మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయం

**ప్రజా సమరం రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది.**

**– డాక్టర్ వెంకటేష్ చౌహాన్**



రాథోడ్, కేరళ , ఏప్రిల్ 06 ::కేరళలో జరుగుతున్న ప్రజా సమరం రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది. ఈ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతుండగా, ప్రజల్లో విశేష స్పందన లభిస్తోంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు స్వరంగా మారుతూ, ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం సాధనే లక్ష్యంగా ఈ ప్రజా ఉద్యమాన్ని శక్తివంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా సమరంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం ప్రజల్లో చైతన్యం నింపుతూ, మార్పు కోసం పోరాటానికి దారి తీస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేరళలో రాజకీయ పరిస్థితులు ఈ ఉద్యమంతో కొత్త మలుపు తిరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేరళలో రాజకీయ వాతావరణం వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ ధీమా వ్యక్తం చేశారు.ప్రజల్లో మార్పు కోసం పెరుగుతున్న ఆకాంక్షలు, ప్రస్తుత పరిస్థితులపై అసంతృప్తి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని, వాటికి పరిష్కారం చూపగల శక్తి కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు.ఆదివాసి గిరిజనులు సహా అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, సామాజిక న్యాయం మరియు సమానత్వం సాధనే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, ప్రజల ఆశలు నెరవేరుతాయని డాక్టర్ వెంకటేష్ చౌహాన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**--కమలం పార్టీకి 47 ఏళ్లు.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల పరిధిలోని రాజలింగాల గ్రామంలోని 47 వ బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈసందర్భంగా బిజెపి పార్టీ జిల్లా నాయకులు నరుకుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నల్లమోతు రమేష్ తన నివాసంలో బిజెపి పార్టీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరుకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... దేశ అభివృద్ధి బీజేపీతో నే సాధ్యమని, దేశ అభివృద్ధిలో బిజెపి పాత్ర ఎంతో ఉందని , పల్లె అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని , ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి ఆవిర్భవించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ముందుగా బిజెపి పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## పాలన ద్వారా ప్రజలకు పారదర్శకంగా లబ్ది జరిగేలా చర్యలు

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– మాతృ, శిశు మరణాలు సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా చర్యలు**

**– పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలన ద్వారా ప్రజలకు పారదర్శకంగా లబ్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిపాలన అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో నమోదు అవుతున్న సిబ్బంది హాజరును పరిశీలించి, తక్కువ సిబ్బంది హాజరు నమోదు ఉన్న ప్రభుత్వ శాఖల అధికారులు కారణాలతో కూడిన వివరణ సమర్పించా లని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ భూ భారతి దరఖాస్తులు, భూ సేకరణ, అటవీ, రెవెన్యూ శాఖ భూ వివాదాల పరిష్కారం వంటి పలు అంశాలపై గురువారం రెవెన్యూ శాఖ, ఇతర సంబంధిత అధికారులతో రివ్యూ ఉంటుందని, అధికారులు సంపూర్ణ సమాచారంతో సమావేశానికి హాజరవ్వాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్రుపాలెం మండలం



రాజులపాలెంలో మహిళా సంఘాల ద్వారా చేపట్టిన సౌర విద్యుత్ ప్లాంట్ చివరి దశకు చేరుకుందని, చిన్న కోరుకొండిలో పనులు ఆలస్యం అవుతున్నాయని, ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల పట్ల ప్రతి శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్త్ వీక్ సంబంధించి నిర్దేశించిన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని పంచాయతీ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో మాతృ, శిశు మరణాలు సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా మిషన్ జీరో పేరుతో కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా హై రిస్క్ గర్భిణీ కేసులు గుర్తించి అవసరమైన వైద్య చికిత్స ముందు నుంచే అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గ్రీవెన్స్ అనంతరం ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రణాళికాబద్ధంగా రబీ (యాసంగి) పంట ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లో గ్రీవెన్స్ అనంతరం ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రబీ పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తూ, ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుల నుంచి డిమాండ్ రాకముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని, ప్రతి మండల పరిధిలో కోతలు ఏ సమయంలో జరుగుతాయో షెడ్యూలు సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచించారు. గన్ని సంచులు అవసరం మేరకు ఆర్డర్ చేసి తెచ్చి పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. రబీ కొనుగోలు సజావుగా సాగేందుకు వీలుగా ప్రతి వాహనానికి జిపిఎస్



ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## వైరా బస్టాండు అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం

**ఎం డి నాగిరెడ్డి.**



. వైరా. నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర ఆర్ టి సి ఎం డి నాగిరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని వైరా,మధిర,పాల్వంచ బస్టాండు లను సోమవారం జిల్లా టి జి ఆర్ టి సి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ బస్టాండు ల అభివృద్ధికి ఏమేమి చేయవచ్చో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైరా బస్టాండు నుండి ప్రతి రోజూ 30 నుండి 40 వేల మంది ప్రయాణీకులు వారి దైనందిన కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ,అటువంటి రద్దీ బస్టాండు ను అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేయటం మా బాధ్యతని అన్నారు. అలా కాకుండా నాన్ ట్రాఫిక్ రెవెన్యూ సాధించటానికి ఏవైనా అవకాశాలు ఉన్నాయేమో పరిశీలించనున్నట్లు తెలిపారు. కాని అందుకు తగిన బడ్జెట్ మా వద్ద ఉండదని అన్నారు. రాష్ట్రం లో దాదాపు అన్ని బస్టాండ్లు 20 నుండి 40 ఏళ్ల పైబడినవే అన్నారు. వాటికి మెయింటినెన్స్ ఉండనందున పడిపోవటం జరుగుతుందని అన్నారు. వైరా బస్టాండ్ కు గతం లో రెండు ఇన్ గేట్లు,రెండు ఔట్ గేట్లు ఉండి బస్సుల రాకపోకలు ఈజీ గా ఉండేదని, కాని జాతీయ రహదారి కి ఆనుకుని ఉన్న ఒక ఇన్



గేటు,ఒక ఔట్ గేటును మూసి వేసినందున మూడు రోడ్ల కూడలిగా ఉన్న క్రాస్ రోడ్డు నుండి బసుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని కొందరు ఎం డి దృష్టికి తీసుకు రాగా, ప్రమాదాలు జరగకుండా తీసుకున్న సాంకేతిక నిర్ణయమని నాగిరెడ్డి స్పష్టం చేశారు. స్మార్ట్ కార్డుల విషయమై ప్రశ్నించగా స్మార్ట్ కార్డుల ను ఈ వేసవిలోనే ఇచ్చే ఆలోచన చేస్తున్నామని, ఆ ప్రయత్నం లోనే ఉన్నట్లు చెప్పారు. ఆయన వెంట కరీంనగర్ జోన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సొలో మాన్, ఖమ్మం రీజినల్ మేనేజర్, మధిర డిపో మేనేజర్ తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లాలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**

**పెద్దింటి నవీన్ కుమార్ సదానంద్ రెడ్డి**



వికారాబాద్ 06ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు గ్రామాల్లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాలలో వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దింటి నవీన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి, ఉప సర్పంచ్ శివరాజ్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రాఘవేందర్, మీడియా ఇన్‌చార్జ్ మోహన్ రెడ్డి తదితర నాయకులు కూడా వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.


## వెల్జాల్ లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం,పాల్గొన్నా ఎమ్మెల్యే

**–వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి 3,కోట్ల ప్రొసిడింగ్ అందజేత**

**–కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,**



నేటిశుభోదయ: తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోభాగంగా వెల్జాల్ గ్రామానికి చెందిన మంద సుమిత్ర రాములు ఇంద్రమ్మ ఇంటి నూతన గృహప్రవేశం చేయండం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి, హాజరయ్యారు. ఇందిరమ్మ ఇంటి యజమాని మంద సుమిత్ర రాములు దంపతులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేను స్థానిక నాయకులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని తెలియజేయడం జరిగింది. అనంతరం వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కోసం టూరిజం శాఖ నుండి 3 మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని చేయించిన ప్రొసీడింగ్ ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి కి గ్రామస్తులు నాయకుల సమక్షంలో అందించడం జరిగింది. అనంతరం వెల్జాల్, మాదయపల్లి,చౌదర్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులను అందించడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ మైనార్టీల అధ్యక్షులు ఎండి ఆరిఫ్ జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్,అధికారులు రమేష్, శ్రీకాంత్, జానకి రామ్ రెడ్డి, శేఖర్, కార్యదర్శి శరత్,కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ వినీల సంజీవ్ యాదవ్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చర్ల వెంకట్ రెడ్డి అజీమ్,మాజీ ఎంపీటీసీ అంబాజీ,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,నాయకులు మల్లేష్ యాదవ్, ఏ అంజయ్య గౌడ్ పి రమేష్ యాదవ్, లక్ష్మి నారాయణ,బి నర్సింలు అజీజ్ రేణు రెడ్డి, డేవిడ్, ప్రదీప్ రెడ్డి,మెరిగె గోపాల్,ఏ శ్రీనివాస్ గౌడ్,జోగు రమేష్, సి ఆంజనేయులు టి భాస్కర్, ఏ,రాజేందర్ రెడ్డి,వి, రాజు, నరసింహారెడ్డి, జూలపల్లి శ్రీను, నాగేష్, లింగం యాదవ్, రాజు, పి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## 13 న పాత వస్తువులకు వేలం పాట

ఖమ్మం, నేటి శుభోదయ ::: పోలీస్ శాఖలోని సిటీ అర్మడ్ ఆర్ఐ స్టోర్ లో గల పాత వస్తువుల బహిరంగ వేలం ఏప్రిల్ 13న నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ఆర్ఐ స్టోర్స్‌కు చెందిన పాత ఫర్నిచర్లు, బ్యాటరీలు, బల్లలు, కుర్చీలు, ర్యాక్‌లు, ఎలక్ట్రానిక్ ఎలక్ట్రికల్, ఇ- వేస్టేంజీ వస్తువులు (సిపియు, యుపిఎస్, మానిటర్లు, ప్రింటర్లు, కీబోర్డులు, ట్యాబ్‌లు) అల్లర్ల నిరోధక పరికరాలు, స్టోన్ గార్డులు, హెల్మెట్‌లు, బాడీ ప్రొటెక్టర్‌లు, డ్రాగన్ లైట్లు, టెంటేజ్ తదితర వస్తువులు/పరికరాలు బహిరంగ వేలం సిటీ అర్మడ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అందుబాటులో ఉంటాయాని, ఆసక్తి గల వారు ఏప్రిల్ 13 న ఉదయం 9:00 గంటలకు ఈ బహిరంగ వేలంలో పాల్గొని కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు.

## ప్రాథమిక విద్యే భవిష్యత్ విజయాలకు పునాది

**: జైపాల్ రెడ్డి**




ఖమ్మం, నేటి శుభోదయ :శామీర్ పేట,ఏప్రిల్ 6: ఒక వ్యక్తి ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అతని విజయాలకు పునాది ప్రాథమిక విద్యేనని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని దేవరయంజాల్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో నేర్చుకున్న విద్యే భవిష్యత్తులో సాధించే విజయాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, తమకు విద్యాబోధన చేసిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత పాఠశాలలో చేరిన తర్వాత కూడా పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కట్టా మీనాకుమారి, శ్రీ సీతారామస్వామి ఆలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఎం. రవీంద్రచారి, లలిత, శివలక్ష్మి, రాఖి, మమత తదితరులు పాల్గొన్నారు. 6ఎస్ ఎమ్ పి టి 3 దేవాలయంజాలను విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టిఏ జిల్లా సభ్యులు బిమిడి జైపాల్ రెడ్డి తదితరులు

## విద్యార్థులు లక్ష్యంతో చదివి మంచి ఫలితాలు సాధించాలి

**: ఎంఈఓ కమలాకర్**



ఖమ్మం, నేటి శుభోదయ :శామీర్‌పేట, ఏప్రిల్ 6: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యంతో చదివి భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలని శామీర్‌పేట్ మండల విద్యాధికారి ఆర్. కమలాకర్ సూచించారు. స్వయం పరిపాలన కార్యక్రమం మరియు 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా సింగాయిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిడి వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ 5వ తరగతి విద్యార్థులు మంచి ప్రగతితో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. వేణు, బి. మురళి, జి. అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. 6ఎస్ ఎమ్ పి టి 2 ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ. కమలాకర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు రామిడి వెంకట్ రామ్ రెడ్డి తదితరులు

## ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం

**: తోటకూర వజ్రేష్ యాదవ్**



ఖమ్మం, నేటి శుభోదయ :కీసర, ఏప్రిల్ 6: అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహాలు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. సోమవారం మల్కాజిగిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్ తిమ్మాయిపల్లి, యాదగిరిపల్లిలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పాల్గొని యజమానులతో గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన గృహనిర్మాణ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి కుటుంబం సొంత ఇంటి లక్ష్యం సాధ్యమవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోళ్ల కృష్ణ యాదవ్, రామిడి విజయరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జూపల్లి రవీందర్, మధుసూదన్ రెడ్డి, రమేష్ గుప్తా, తటాకం లక్ష్మణ్ శర్మ, మచ్చని జంగయ్య యాదవ్, రాయల శ్రావణ్ కుమార్ గుప్తా, దయానందం గౌడ్, పన్నాల బుచ్చిరెడ్డి, యూనిటీ కృష్ణారెడ్డి, చినిగిరి నరసింహ, సత్తిరెడ్డి మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, చర్లపల్లి కృష్ణారెడ్డి, కొండల్ చారి, భాను చారి, శివలింగాల, ఏలూరు శ్రీనివాస్, బక్కని నర్సింగరావు, మల్లారపు సురేష్ గౌడ్, బండారి ఐలేష్ గౌడ్, కోకటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ యాదయ్య, ఎం. ఆంజనేయులు, హరిబాబు గౌడ్, బి. మల్లేష్ యాదవ్, చిత్తారమ్మ టెంపుల్ చైర్మన్ మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, దాయరా బాలనరసింహ, సత్యనారాయణ, పుట్ట పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు ఆస్తిపన్ను చెల్లిస్తే 5% రాయితీ

**: కమిషనర్ చంద్రశేఖర్**



ఖమ్మం, నేటి శుభోదయ :శామీర్ పేట , ఏప్రిల్ 5: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202627)కు సంబంధించిన ఆస్తిపన్నును ఈ నెల చివరి లోపు చెల్లించే వారికి 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆస్తిపన్నును సంబంధిత బిల్ కలెక్టర్లకు లేదా మున్సిపల్ కార్యాలయంలోని కలెక్షన్ కౌంటర్ వద్ద నగదు చెల్లించి రసీదు పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ-సేవ, మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా చెల్లింపు సౌకర్యం ఉందన్నారు. ఆన్‌లైన్ ద్వారా పన్ను చెల్లించదలిచిన వారు వెబ్‌సైట్‌లోకి వెళ్లి సులభంగా చెల్లించవచ్చని తెలిపారు. గడువులోపు పన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని మున్సిపల్ పరిధిలోని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయం



ఖమ్మం, నేటి శుభోదయ : శామీర్ పేట , ఏప్రిల్ 5: అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గాడి మలక్‌పేట్ గ్రామంలో నూతనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు 7వ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధంగా గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు సహకరించడం ఆదర్శప్రాయమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. 6ఎస్ ఎమ్ పి టి 1 అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్ గాదే వెంకటేష్

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎండి,ఆరిఫ్ జన్మదిన వేడుకలు

**-తలకొండపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు ఎం డి,ఆరిఫ్**



నేటిశుభోదయ:తలకొండపల్లి: తలకొండపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి,ఆరిఫ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన తలకొండపల్లి మండల మైనారిటీ అధ్యక్షులు ఆరిఫ్ జన్మదిన వేడుకలు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కోటపాటి రుక్మారావు కు రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న పురస్కారం

**- విద్యా భివృద్ధి, సామాజిక సేవకు గుర్తింపు**

**- 15 ఏళ్ల విద్యార్థుల సేవకు దక్కిన రాష్ట్రస్థాయి గౌరవం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ , బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో ఆదివారం వేడుకగా నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యాభివృద్ధి , సమాజ సేవలో విశేష కృషి చేసి, దళితుల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్న కోటపాటి రుక్మారావు కి ప్రతిష్టాత్మక రాష్ట్ర ప్రభుత్వ దళితరత్న పురస్కారం లభించింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చైర్మన్ గా ఉన్న మహనీయుల జయంతోత్సవ కమిటీ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్‌ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురస్కార ప్రధాన ఉత్సవంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కో కన్వీనర్ దొమ్మాటి సుదర్శన్ బాబు చేతుల మీదుగా రుక్మారావు దళితరత్న పురస్కారాన్ని అందుకున్నారు. కోటపాటి రుక్మారావు గత 15 సంవత్సరాలుగా దళితుల విద్యా అభివృద్ధి, హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, సామాజిక అవగాహన కార్యక్రమాలు, యువతకు మార్గనిర్దేశకులుగా కృషి చేస్తున్నందుకు గాను ఈ దళితరత్న పురస్కారం లభించింది. ఈ సందర్భంగా దళితరత్న పురస్కారం అందుకున్న కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం , సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని, సమ సమాజ స్థాపన కోసం తన వంతుగా కృషి చేస్తానని, పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సామాజిక సేవకు అంకితం అవుతానని, విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. దళితరత్న పురస్కారం అందుకున్న కోటపాటి రుక్మారావును షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, జాయింట్ డైరెక్టర్ బి..శ్రీనివాస రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస రావు, సూపర్నెంట్స్ అలీముద్దీన్, బాలసానిరెడ్డి, ఏ ఎస్ సి డి ఓ మోహన్, కళ్యాణ్, అల్లిబిల్లి మహేందర్, ఉత్సవ కమిటీ బాధ్యులు జి.చెన్నయ్య, కరెన్సీ పై బిఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రణ కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల పరుశురామ్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. దళితరత్న అవార్డు అందుకున్న రుక్మారావును ఖమ్మం ఎన్ ఎస్ సి కాలనీ ఎస్సీ బి బాలుర వసతి గృహ సిబ్బంది , విద్యార్థులు , హెచ్ డబ్ల్యు ఓ లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ జిల్లా నాయకులు , టీఎస్జీవోస్ నాయకులు, టీజీవోస్ నాయకులు పలు ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రజాసంఘాల నాయకుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.


## పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి**

**- మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన




పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు. పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐ నాగబాబు,ఎస్సై శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీఎస్టీ సంస్కరణలపై జాతీయ సదస్సు ప్రారంభం




వికారాబాద్06ఏప్రిల్ నేటి శుభోదయ:వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. విద్యా ఉత్సాహం, శాస్త్రీయ విశ్లేషణలు మరియు ఆలోచనాత్మక చర్చలతో కార్యక్రమం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి జీఎస్టీ భారత ఆర్థిక వ్యవస్థపై తీసుకువచ్చిన మార్పులు మరియు విద్యా రంగంలో దాని ప్రాధాన్యతపై విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ ఎల్. సి. మల్లయ్య పరిశోధన, ఆవిష్కరణల అవసరాన్ని వివరించి విధాన రూపకల్పనలో విద్యావేత్తల పాత్రను గుర్తుచేశారు. ప్రత్యేక అతిథిగా ఆహ్వానించబడిన ప్రొఫెసర్ పి. బాల భాస్కర్ అత్యవసర కార్యక్రమాల కారణంగా హాజరు కాలేకపోయినా, సదస్సు విజయవంతం కావాలని తన సందేశాన్ని పంపించారు. ఆ సందేశంలో జీఎస్టీ అమలులో ఉన్న పరిపాలనా సవాళ్లు మరియు పాలనాపరమైన అంశాలను ప్రస్తావించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ పి. వి. గీతా లక్ష్మి పట్నాయక్ విద్యాసంస్థలు, పరిశ్రమలు మరియు విధాన నిర్ణేతలు కలిసి పనిచేసి ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. సదస్సు లక్ష్యాలు మరియు ముఖ్యాంశాలను కన్వీనర్ డాక్టర్ ఎస్. కరీముల్లా సమగ్రంగా వివరించారు. సభ ప్రారంభంలో సి. సోమన్న స్వాగతం పలికారు. కార్యక్రమం ముగింపులో రాధిక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు డెబ్బై పరిశోధనా పత్రాలను రెండు సంపుటాలుగా ప్రచురించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం జరిగిన సాంకేతిక సమావేశాల్లో జీఎస్టీ సంస్కరణలు, ఎంఎస్ఎంఈల అభివృద్ధి, సరఫరా వ్యవస్థ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధస్సు వినియోగం, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై పత్రాల ప్రదర్శనలు జరిగాయి. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల మధ్య చురుకైన చర్చలు జరిగాయి. మొత్తంగా సదస్సు మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. ఈ చర్చలు జీఎస్టీ ప్రభావంపై లోతైన అవగాహన పెంచి రెండో రోజు కార్యక్రమాలకు బలమైన పునాది ఏర్పరిచాయి. వికసిత భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర ఆర్థికాభివృద్ధికి ఈ సదస్సు దోహదం చేయనుంది.

## జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధి పోలీసుల ప్రధాన లక్ష్యం

**– చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఆదివాసీ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఏజెన్సీ గ్రామాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కమ్యూనిటీ హాళ్ళను ప్రారంభించడం జరిగింది. చర్ల మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన కుర్నపల్లి,బత్తినపల్లి,చెన్నాపురం, దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప,ముల్కనపల్లి ఏజెన్సీ గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పలు కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్ల మండలం బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో కూడా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్దే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు. ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి ఏజెన్సీ గ్రామానికి విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించే విధంగా



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే వారికి కమ్యూనిటీ హాళ్ళను అందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్న పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ, దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ,సీఆర్పీఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 31వ వార్డులో ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాక్ నిధులు ఖర్చయినా అభివృద్ధి ఎక్కడ కాలనీ ప్రజల ఆవేదన



**అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా**


**చెత్త వల్ల పరిసరాలు దుర్వాసన**

**రాత్రుల్లో భయాందోళన పరిస్థితి**

వికారాబాద్06ఏప్రిల్ నేటి శుభోదయ :31వ వార్డులో కె. రాజయ్య వెనుక వీధిలో ఉన్న పాత బావి ప్రదేశం అభివృద్ధి పేరుతో ప్రారంభమైన పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ కాలంలో ఈ ప్రదేశాన్ని ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయడానికి నిధులు ఖర్చు చేసినప్పటికీ, పూర్తి స్థాయి పనులు జరగకపోవడంతో ఆ ప్రదేశం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై ప్రమాదకర స్థితికి చేరిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖాళీ ప్రదేశం శుభ్రత లేకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం వల్ల చెత్త డంపింగ్ కేంద్రంగా మారిపోయింది. దాంతో పాటు తాగుబోతులు, అసాంఘిక శక్తులు అక్కడ చేరే పరిస్థితి ఏర్పడిందని కాలనీ ప్రజలు చెబుతున్నారు. కాలనీ మధ్యలో ఉండాల్సిన అభివృద్ధి ప్రదేశం ప్రజలకు భయం కలిగించే స్థితికి చేరడం వారిని తీవ్రంగా కలచివేసింది. ముఖ్యంగా పిల్లలు, మహిళలు సాయంత్రం సమయంలో బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొనడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం వాకింగ్ లేదా వ్యాయామం చేయాలంటే కాలనీ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. రోజువారీ పనులతో అలసిపోయే ప్రజలకు ఇది పెద్ద ఇబ్బందిగా మారిందని వారు చెబుతున్నారు. ఈ ప్రదేశాన్ని వాకింగ్ ట్రాక్ మరియు ఓపెన్ జిమ్‌గా అభివృద్ధి చేస్తే వృద్ధులు, మహిళలు, యువత అందరికీ ఉపయోగపడే ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందని వారు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పాత బావి ప్రదేశాన్ని పార్క్‌గా, వాకింగ్ ట్రాక్‌తో పాటు ఓపెన్ జిమ్ సదుపాయాలతో అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. అభివృద్ధి జరిగితే కాలనీ అందంగా మారడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తులకి ఇంకా గడువు ఉన్నది

**తొందర పాటు తో తప్పులు చేయొద్దు:టీయూడబ్ల్యూజే జిల్లా నేతలు**




సంగారెడ్డి,ఏప్రిల్ 6(నేటి శుభోదయ):అక్రెడిటేషన్ కార్డు దరఖాస్తులకు సంబంధించి సోమవారం వరకే గడువు అనేది పూర్తిగా అవాస్తవం అని టీయుడబ్ల్యూజే (ఐజెయు)రాష్ట ఉపాధ్యక్షుడు ఎంఎ కే ఫైసల్,జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి,జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రుమాండ్ల అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి అసిఫ్ పేర్కొన్నారు. ఇంకా జిల్లా స్థాయిలో అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు కాలేదని వారన్నారు. ఈ కమిటీ ఏర్పాటు కావడానికి సమయం పడుతుందని అన్నారు. కమిటీ ఏర్పాటు అయిన తర్వాత సమావేశం జరగడానికి మరో రెండు మూడు రోజులు పడుతుంది అని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో కూడా కమిటీ సమావేశం జరిగి,కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. అర్హులైన జర్నలిస్టు మిత్రులందరికీ కార్డులు వచ్చే విధంగా కొన్ని గైడ్ లైన్స్ రాబోతున్నాయని చెప్పారు. ఈ కారణంగా దరఖాస్తు చేసుకునే గడువు ఇంకా ఉన్నదని స్పష్టం చేశారు. జర్నలిస్టు మిత్రులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. అందరూ ఒకటే సారి దరఖాస్తు చేస్తున్నందున,సర్వర్ లో కూడా సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఈ తొందర పాటు లో తప్పులు దొర్లే అవకాశం ఉన్నదని వారు అన్నారు. తప్పులు దొర్లితే దరఖాస్తులు తిరస్కరణకు గురవుతాయని పేర్కొన్నారు. గడువు ఇంకా ఉన్నందున ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వారు సూచించారు. రెండు సంవత్సరాల తర్వాత కొత్త కార్డులు వస్తున్నాయని,అర్హులందరికీ అక్రెడిటేషన్ కార్డు రావాలని యూనియన్ నేతలు ఆకాంక్షించారు.

## గిరిజన విద్యార్థిని కళా నైపుణ్యాన్ని అభినందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06,( నేటి శుభోదయ),గిరిజన సంక్షేమ ఆశ్రమ మరియు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటూ వారికి ఇష్టమైన కళలు మరియు చిత్రలేఖనంల పై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ గురుకులం డిగ్రీ కళాశాల ఖమ్మం లో బిఎ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇర్పా స్వాతి వివిధ కళలకు సంబంధించిన చేతితో చిత్రీకరించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. ఇర్పా స్వాతి చదువుకుంటూ కళల పట్ల దృష్టి సారించి పెయింటింగ్ చిత్రాలు పట్ల ఆసక్తి చూపించి ఆమె గీసిన చిత్రాలు చాలా అందంగా ఉన్నాయని అందుకు ఆ పాపను అభినందిస్తూ గిరిజన మ్యూజియంలో పాత తరం ట్రైబల్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను ట్రైబల్ మ్యూజియంలో ప్రదర్శనకు ఏర్పాటు చేస్తామని అలాగే కళాశాల అభివృద్ధికి మరియు పెయింటింగ్ చిత్రాలు చిత్రీకరిస్తున్న విద్యార్థినిలను స్వయం ఉపాధి కోర్సులకు ప్రోత్సహించడానికి అలాగే డిగ్రీ చదువులతో పాటు ఈ విద్యా సంవత్సరం వివిధ రకాల స్వయం ఉపాధి కోర్సులు ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. అనంతరం ఖమ్మంలోని డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులకు రెండు లక్షల రూపాయల చెక్కును మరియు పెయింటింగ్ చిత్రాలు చిత్రీకరించిన ఇర్పా స్వాతికి ప్రోత్సాహకంగా 22 వేల ఐదు వందల రూపాయల చెక్కును అందించి ఈ పెయింటింగ్ చిత్రాలకు గుర్తింపు పొందేలా తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం ఈర్పా స్వాతి చిత్రీకరించిన 16 రకాల వివిధ భంగిమలు గల పెయింటింగ్ చిత్రాలను పిఒకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ రజని, కళాశాల టీం లీడర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం చేయాలి

**: కలెక్టర్ మను చౌదరి ఆదేశం**



మేడ్చల్‌మల్కాజిగిరి, ఏప్రిల్ 6: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలు ఆలస్యం లేకుండా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి డీఆర్ఓ చంద్రావతితో కలిసి కలెక్టర్ మొత్తం 177 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో వ్యయప్రయాసలతో అధికారులను ఆశ్రయిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి అధికారిపై ఉన్న బాధ్యత అని అన్నారు. అందువల్ల అందిన అర్జీలను వెంటనే పరిష్కరించడంతో పాటు పరిశీలనలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు.అలాగే తిరస్కరించే దరఖాస్తుల విషయంలో కారణాలను స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో వెంట వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బిజెపిని బలోపేతం చేయాలి

**-బీజేపీ అంటే దేశ ప్రజల జీవనాడిగా పుట్టిన పార్టీ**

**-జంగారెడ్డిపల్లి లో బిజెపి జెండా ఆవిష్కరించిన భూత్ అధ్యక్షుడు చెన్నకేశవులు**



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరించిన భూత్ అధ్యక్షుడు చెన్నకేశవులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి అంటే పత్రికల నుండి,టీవీ చానల్ల చమక్ నుండి,ట్విట్టర్ హ్యాండిల్ నుండి,యూట్యూబ్ ఛానల్ నుండి పుట్టినటువంటి పార్టీ కాదు బిజెపి కార్యకర్తల త్యాగాల,తపస్సుల నుండి పుట్టినటువంటి పార్టీ బిజెపి.క్షేత్రస్థాయిలో పనిచేసి ముందుకు కొనసాగింది,పల్లెటూర్లలో ఉన్న పొలాల మధ్యల పేద ప్రజల మధ్య భుజం తో భుజం తట్టి ఆక్రందనల మధ్యల ముందుకు కొనసాగింది.అంత్యోదయ సిద్ధాంతాన్ని భుజాన వేసుకుని చిట్ట చివరి పేదవారి వరకు ప్రభుత్వ ఫలాలు చేరాలని కాంక్షించిన గొప్ప పార్టీలో నేను కార్యకర్తగా పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాను.బిజెపిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు ఉప్పు కేశవులు సీనియర్ నాయకులు సభ్యులు చెన్నం శెట్టి మనోహర్ ,ఆయిల్ శ్రీశైలం గౌడ్,పసునూరి చంద్రమౌళి,భాస్కర్ గౌడ్ ఉప్పు మన్యం, మీసాల రాములు,ఉప్పు రామస్వామి,పసునూరి భాస్కరాచారి మద్ది బాబు,ఉప్పు రామకృష్ణ, ఉప్పు శ్రీను, పుల్ రెడ్డి వీరేష్, ఉప్పు యాదగిరి, పరంధాములు గౌడ్,బొమ్మనమైన మనోహర్,పబ్బతి శ్రీశైలం,ఉప్పు నందు, ఒమన్ గౌడ్,పసునూరి నవీన్,బొమ్మనమైన ప్రశాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐఇంటింటి కార్యక్రమానికి సిపిఐ

## జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ హాజరు



రాజేంద్రనగర్,ఏప్రిల్6(నేటి శుభోదయ):ఇంటింటి సిపిఐ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ,జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యలు మంగళవారం శంషాబాద్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరిలు కలసి తెలిపారు.శంషాబాద్ మండల కేంద్రంలోని ఒక హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో సూచించారు.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ..సిపిఐ జాతీయ నాయకులు నారాయణ అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవకారుడు అన్నారు.ఆయన ఇంటింటి సిపిఐ కార్యక్రమంలో ఎండను లెక్కచేయకుండా మండుటెండల్లో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో ఆయన పాల్గొనడం క్రింది శ్రేణి నాయకత్వానికి ఆదర్శం అవుతారని ఆయన తెలిపారు.మంగళవారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేయాలని పిలుపునిచ్చారు.

## రాల్లగూడ ప్రకాష్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన ప్రత్యేక పూజాకు హాజరైన సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 6(నేటి శుభోదయ):రాల్లగూడ ప్రకాష్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ గణపతి యంత్ర ప్రతిష్టాపన ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,బండి శ్రీధర్ యాదవ్,మోహన్ రెడ్డి,నర్సింగ్ రావు,రాజేందర్ గౌడ్,సంతోష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డు రూపొందించాలి**

**- విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించాలి**

**ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యా సంస్థలలో చదివే ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి హెల్త్ కార్డు రూపొందించే విధంగా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలలో తిరుగుతూ మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్లను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం సోమవారం విద్యార్థు లకు అందించడానికి సిద్ధం చేస్తున్న అన్నం, కూరలను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టాలని, కావాలసిన ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు అందించాలని, మంజూరైన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం తమ పరిధిలో ఉన్న కేజీబీవీ, గురుకులం, ప్రభుత్వ విద్యా సంస్థలను తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులు, భోజన నాణ్యత పర్యవేక్షించాలని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలను ఆర్.బీ.ఎస్.కే. ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి డిజిటల్ హెల్త్ కార్డు అందించే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, రుచికరమైన ఆహారం అందించాలన్నారు. వంట సిబ్బంది అందించే ఆహారంతో మంచి ఆరోగ్యంతో విద్యార్థులు చదువుపై దృష్టి పెడతారని వివరించారు. వంట సిబ్బంది శుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రభుత్వం అమలు చేసే మెనూ ప్రణాళిక పద్ధతులు ద్వారా భోజన నాణ్యతను మరింత మెరుగుపరచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందిస్తూ పదవతరగతి పరీక్షలలో వందశాతం ఫలితాలు వచ్చే విధంగా చొరవ చూపాలని, ప్రత్యేక విద్యా క్లాసుల ద్వారా శిక్షణ ఇస్తూ పోటీ ప్రవేశ పరీక్షలకు కూడా విద్యార్థులను సన్నద్ధం చేసి వాటిలో మంచి ర్యాంకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలతో పాటు మరుగుదొడ్లు ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని, అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధులతో కేటాయించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ,ఖమ్మం రూరల్ కెజిబివి స్పెషలాఫీసర్ ఆసియా బేగం, విద్యాశాఖ, మున్సిపల్, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..





# ఏజెన్సీలో చట్టం చుట్టమైందా

**అశ్వారావుపేటలో అడ్డగోలుగా 1/70 చట్టం ఉల్లంఘన!**

**నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణం!**

**బినామీల పేర్లతో పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు!**

**మౌనంగా ఉన్న ప్రభుత్వ యంత్రాంగం!**

**గిరిజన హక్కులకు తిలోదకాలు!**

అశ్వారావుపేట ఏప్రిల్ 6 (నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మండలంలోని ఏజె న్సీ ప్రాంతాల్లో గిరిజనుల రక్షణ కవ చంలాఉండాల్సినచట్టాలు కాగితా లకే పరిమితమవుతున్నాయా? నిబంధనల పేరుతో గిరిజనులను నియంత్రించే యంత్రాంగం, గిరిజనే తరుల అక్రమ నిర్మాణాల దగ్గరకు వచ్చేసరికి కళ్లు మూసుకుంటోం దా? అంటే అవుననే అంటోంది అశ్వారావుపేట ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం. అశ్వారావుపేట మండలంలో 1/70చట్టం మరియు పీసా చట్టాలను తుంగలో తొక్కు తూ జరుగుతున్న అక్రమాలపై సో మవారం ఆ సంఘం అధ్యక్షులు పాయం దుర్గారావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమ ర్పించారు. నిబంధనల ఉల్లం ఘనల పర్వంవినాయకపురం, ఆసుపాక రెవెన్యూ పరిధిలో ఏజె న్సీ చట్టాలను బేఖాతరు చేస్తూ గిరిజనేతరులు భూ క్రయవిక్రయా లు జరపడమే కాకుండా,భారీ ఎ





త్తున వ్యాపార సముదాయాలను నిర్మిస్తున్నారని సంఘం నేతలు ఆ రోపించారు. ఏజెన్సీ ఏరియాలో గి రిజనేతరులు ఇల్లు కట్టుకోవడానికే పరిమితులు ఉండగా, ఏకంగా జి ప్లస్ వన్, జి ప్లస్ టు, జి ప్లస్ త్రీ, తరహాలో బహుళ అంతస్తుల మే డలు ఎలా వెలుస్తున్నాయని వారు ప్రశ్నించారు. ఈ నిర్మాణాలకు పం చాయతీ అధికారులు ఏ ప్రాతిపది కన అనుమతులు ఇచ్చారో సమా ధానంచెప్పాలనిడిమాండ్ చేశారు.

### బినామీల రాజ్యమేలుతోంది!

నిరుపేద గిరిజనుల పేర్లను అడ్డం పెట్టుకుని బినామీల ద్వారా పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాళ్లు, రైస్ మిల్లు లు నిర్మిస్తూ వ్యాపార సామ్రాజ్యాల ను విస్తరిస్తున్నారని ఆవేదన వ్య క్తం చేశారు. అధికారుల కళ్లముందే ఇన్ని అక్రమాలు జరుగుతున్నా, వారుచూసీ చూడనట్లు వ్యవహరిం చడం వెనుక ఉన్న మతలబు ఏమి టని వారు ప్రశ్నించారు.చట్ట వ్యతి రేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీ సుకోవడంలో యంత్రాంగం విఫల మైందని విమర్శించారు. అధికా రుల నిర్లక్ష్యంపై విమర్శలు ఏజెన్సీ ఏరియా చట్టాలైన పీసాను రియు 1/70 యాక్టులను గాలికి వ దిలేసి, గిరిజనేతరులకు పరోక్షంగా సహకరిస్తున్న అధికారుల తీరుపై గిరిజన లోకం మండిపడుతోంది. మా భూములను రక్షించాల్సిన అ ధికారులే అక్రమాలకు వంత పాడ టం దుర్మార్గం అని పాయం దుర్గా రావు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఆయా గ్రామాల్లో జరుగుతున్న అ క్రమ నిర్మాణాలను తనిఖీ చేసి, అ క్రమార్కులపై కఠిన చర్యలు తీసు కోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## విదేశీ ఉద్యోగాలకు మార్గం మేడ్చల్ యువతకు స్వర్ణావకాశం

**ఏప్రిల్ 20లోపు దరఖాస్తులకు ఆహ్వానంమేడ్చల్,**

మల్కాజిగిరి ఏప్రిల్ 6: జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ తెలిపారు. సోమవారం తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ టి ఓ ఎమ్,కె ఓ ఎమ్ ) ద్వారా ఆస్ట్రేలియా, ఒమాన్, జర్మనీ, ఖతార్ (దోహా), గ్రీస్ దేశాల్లో వివిధ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానెల్ బీటర్, కార్ మెకానిక్ పోస్టులు ఉండగా, ఒమాన్‌లో టెక్నికల్, వ్యవసాయ, లాండ్రీ తదితర విభాగాల్లో అవకాశాలు ఉన్నాయి. జర్మనీలో నర్సింగ్, ఎలక్ట్రికల్, టెక్నికల్ రంగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఖతార్‌లో జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ అర్హతతో పురుషులు, మహిళలకు నర్సింగ్ పోస్టులు లభ్యమవుతాయి. గ్రీస్‌లో హోటల్, సేవా రంగాలకు చెందిన పలు పోస్టులు ఉన్నాయి.ఈ అవకాశాలను వినియోగించుకోవాలనుకునే అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతలు, సంబంధిత అనుభవ వివరాలతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయం, 2వ అంతస్తు, గది నం. ఎా-2, ఐడీఓసీ భవనంలో సంప్రదించాలని సూచించారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.ఏప్రిల్ 20, 2026లోపు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విదేశాల్లో స్థిర ఉపాధి పొందాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జి. కాంతమ్మ ఆకాంక్షించారు.

## ప్రమాదానికి గురైన విలేకరిని పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



నేటిశుభోదయ: తలకొండపల్లి (ఏప్రిల్ 6):ఆమన్గల్ మండల కేంద్రంలో ఈనెల 5న ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న సాక్షి విలేఖరి ఆఫీజ్ ను సోమవారం నాడు టిడబ్ల్యూజే బ్లాక్ కమిటీ నాయకులు పరామర్శించారు.ఈనెల ఐదున ఆమనగల్ పట్టణంలో బైక్ పై ఉన్న హాఫీజు ను బుల్లెట్ బండి పై వచ్చిన వ్యక్తి అతని ఢీకొని పరారయ్యాడు.

దీంతో చుట్టుపక్కల వారు గమనించి ఆసుపత్రికి తరలించారు .సోమవారం నాడు ఆస్పత్రిలో అతనికి సర్జరీ నిర్వహించారు.ఈ విషయం తెలుసుకున్న టి డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు అమంగల్ పట్టణంలోని న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న హాఫీజును పరామర్శించి ధైర్యం తెలిపారు.

ఈ కార్యక్రమంలో అమంగల్ బ్లాక్ కమిటీ( టిడబ్ల్యూజేఎఫ్),అధ్యక్షులు దర్వుల శంకర్, బ్లాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి నరేష్,కార్యదర్శి తూర్పు శీను ,నాయకులు కానుగుల వెంకటయ్య తదితరులు పరామర్శించారు.

## తలకొండపల్లి లో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**-ఘనంగా భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం (స్థాపన దివస్)**

**-తలకొండపల్లి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ అధ్యక్షతన తలకొండపల్లి బస్టాండ్ ఆవరణలో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది.తధనంతరం బీజేపీ మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్ మాట్లాడుతూ...బీజేపీ పార్టీ చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకి తెలిపి రానున్న రోజుల్లో తెలంగాణ రాష్టం లో అధికారమే లక్ష్యం గా ప్రతి కార్యకర్త పని చేయాలనీ, గ్రామాలలో బిజెపి ని బలేపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.ప్రజలను చైతన్యపరిచి పార్టీ పటిష్టకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి శానమోని పాండు,దుగ్గపురం తిరుపతయ్య, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి కుమార్, బీజేపీ జిల్లా నాయకులు పెరుమాళ్ళ రాజు,బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి హరికాంత్, బీజేవైఎం తాలూకా కన్వీనర్ పద్మ అనిల్,పోతుగంటి మహేష్, పెదయ్య, నూకం మహేష్,పుట్ట నాగరాజు,పోలే కిరణ్,బోల్ల శ్రీను, ఠాగూర్,తుమ్మ శ్రీను,యాదయ్య, కళ్యాణ్,మార్చ శివ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## "సురక్షిత ఆహారం ఆరోగ్య జీవితం" సందేశంతో హెల్త్ వీక్ ప్రారంభం




కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఫుడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. కేశంపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో గ్రామపంచాయతీ వద్ద ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఆహార భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. అనంతరం పీహెచ్‌సీలో "ఫుడ్ ప్రాక్టీస్ అండ్ ఫుడ్ బోర్న్ డిసిసిఎస్ " అంశంపై



అవగాహన సమావేశం నిర్వహించారు. శుభ్రత, సురక్షిత ఆహార వినియోగం, మరియు వ్యాధుల నివారణపై వైద్యులు ప్రజలకు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందిస్తాం

ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో గల అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీ దుగా లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సహా యం చేసి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తం గా అనేక కుటుంబాలను ఆదుకుం టుందన్నారు దరఖాస్తు చేసిన కొద్ది రోజుల్లోనే నిధులు మంజూరు చే స్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి అశ్వా రావుపేట నియోజకవర్గ ప్రజల తర పున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు అలాగే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమం త్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జగ దీశ్వరి ఎంపీడీవో మహాలక్ష్మి ఎంపీ ఓ షబానా ఎంఈఓ ఆనంద్ కుమా ర్ పర్సా వెంకట్ భానోత్ భీముడు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నా యకులు,సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు,ప్రజా ప్రతి నిధులు,తదితరులు పాల్గొన్నారు

## పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే**

**సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి**

**మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06,( నేటి శుభోదయ),జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు.పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐ నాగబాబు,ఎస్సై శ్రావణ్,సిబ్బంది పాల్గొన్నారు.




## మణికొండలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:బాల్రెడ్డి రవికాంత్ రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్06(నేటి శుభోదయ):మణికొండ డివిజన్లో ని భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి రవికాంత్ రెడ్డి పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం కార్యకర్తలందరూ స్వీట్లు మిఠాయిలు తినిపించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు. మాజీ వైస్ చైర్మన్ కొండకర్ల నరేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు సిహెచ్ ఇందిరా. మహిళా మోర్చా అధ్యక్షురాలు అప్పల అనిత.మాజీ కౌన్సిలర్ వందన నాగేష్,శ్వేతా రవికాంత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప.మాజీ కో ఆప్షన్ మెంబర్ జొన్నాడ సిద్ధప్ప.ప్రధాన కార్యదర్శి జి వినోద్.ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బీ శివ కుమార్,ఈ నర్సింగ్ రావు.పక్కనాటి సత్యనారాయణ,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు వై యాదయ్య,డి రాజేష్,కాశీనాథ్,ఎన్ గణేష్,సతీష్ కుమార్,బాల భారతి, మధువోర్స్.రమణ భీమ్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆహార భద్రత పై అవగాహన కార్యక్రమాలు

**ఆహార భద్రత అధికారి శరత్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06,( నేటి శుభోదయ),ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఆహార భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించబడినట్లు జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి నుండి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించగా సుమారు 75 మంది పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా సురక్షిత ఆహారం వినియోగం, పరిశుభ్రత ప్రమాణాల ప్రాముఖ్యత, నాణ్యమైన ఆహార పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఎక్స్పో నిర్వహించి, ఆహార భద్రతా నియమాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు వివరించారు.



కార్యక్రమానికి హాజరైన వారికి అధికారులు ప్రత్యక్షంగా వివరణలు అందిస్తూ, సందేహాలను నివృత్తి చేశారు. నమోదు మేళా నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నమోదు చేపట్టి, ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై మార్గదర్శకాలు అందించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల వంట కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పోషకాహారం తయారీ, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రతా నియమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు.

# దళితులంతా సంఘటితం కావాలి

**బిజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు**

**కేసీర్ పాలనను తలపిస్తున్న కాంగ్రెస్ పరిపాలన**

**నిధుల కేటాయింపులో చిన్నచూపు**

**ఏజెన్సీ ప్రాంతాల్లో అనాదిగా అన్యాయం**

**ఏప్రిల్ 17,18న జరిగే డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి**

**మారుపాక అనీల్, ఎస్కే సాబీర్ పాషా, నలిగటి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06,( నేటి శుభోదయ),తరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, పోపిడీకి గురవుతున్న దళితులంతా సంఘటితమైన నాడే సమస్యలను అధిగమించే అవకాశం ఉంటుందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్ అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ డిహెచ్పీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేన అనీల్ మాట్లాడుతూ అంటరాని తనం అనే అమానవీయ దురాచారానికి దళితులు తరతరాలుగా బలైపోతున్నారని, సామాజిక, రాజకీయ, ఆర్థిక అసమానతలను ఎదుర్కొంటున్నారని, దీనిని తప్పికొట్టేందుకు దళితులంతా ఏకం కావాలన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు అణిచివేతకు గరువుతున్నారు. దేశంలోని నరేంద్రమోడి పాలనలో దళితులపై దాడులు 400 రెట్లు పెరిగాయని, ఉత్తర భారతంలో దళితులపై జరుగుతున్న అగాయిత్యాలు వర్ణించతరం కాదన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, కూల నిర్మూలన కాగితాలకే పరిమితమైందన్నారు. డా.బి. ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు పాలకుల విధానాల వల్ల అపహాస్యం పాలవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పాలకులు పాతరవేస్తూ ప్రైవేటీ కరణవైపు మొగ్గు చూపుతున్నారని, తద్వారా దళితులు ఉపాధి అవకాశాల్లో వెనుక్కు నెట్టబడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్ సౌకర్యం ఉద్యోగ అవకాశాలు పొందే దళితులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో పాలన సాగిస్తున్న బిజేపి ప్రభుత్వం దేశంలో రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కనీసం రెండు వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్దంగా కేటాయిచాల్సిన 20శాతం నిధులను ఏనాడూ కేటాయించలేదని, అరకొర కేటాయింపులు కూడా దళిత వర్గాల సంక్షేమానికి వినియోగించకుండా పాలకులు దారిమళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన నిధుల్లో గణనీయమైన తగ్గింపు, కోతలు విధింపుతో వివక్షత కొనసాగుతోందన్నారు. 2017-18లో ఎస్సీ సబ్ ప్లాన్ రద్దు చేయడం ద్వారా బిజేపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశంలో 58 శాతం మంది దళితులు భూమిలేని వారు ఉన్నారని, దళితులు సాగు చేసుకుంటున్న భూముల్లో 50 శాతానికి పైగా నీటి సదుపాయం లేదని, దళిత జనాభాలో 65 శాతం ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో తరాలుగా జీవనం సాగిస్తున్న దళితులు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో కూడా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజనులతో పాటు జీవనం సాగుతున్న దళితుల పోడు భూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో అధికారంలోనికి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో దళితులు భూములను లాక్కుందని, ఊరి చివరిన సాగుచేసుకునే దళితుల భూములను స్మశాన వాటికలు, పార్కులు, వనాల పేరుతో లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన వెంటనే భూమిలేని నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మాట తప్పారని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ పాలన ఉందని, ఎన్నికల హామీలో భాగంగా దళితులకు చెవళ్ల డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నిలుపుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దళితుల ఆర్థిక, రాజకీయ సమాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత నిర్మూలన కొరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు, పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందు కోసం ఈ నెల 17,18 తేదీల్లో వరంగల్ వేదికగా జరిగే డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రథం చేయాలన్నారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్తో పాటు దళిత సామాజిక వర్గానికి చెందిన నూతన కార్పోరేటర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె రత్నకుమారి, మోహన్ రావు, పోలమూరి ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజావాణికి 95 ఫిర్యాదులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,డీఆర్డీఓ సాయాగౌడ్,ఆర్డీఓ రాజేంద్రకుమార్,ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### మండల స్థాయి సభలను విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే మండల స్థాయి సభలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ నెల 2న నిర్వహించిన గ్రామ సభలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యాయని,అదే స్ఫూర్తితో మండల స్థాయి సభలను కూడా సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు.మండల సభ నిర్వహణ సమయానికి ముందే ఇందిరమ్మ ఇళ్ళ పెండింగ్ బిల్లులు,రేషన్ కార్డులు,పెన్షన్ లు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో అందిన దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కాగా జనాభా గణనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,అన్ని మున్సిపల్ పట్టణాలు,మండలాలలో ఈ ప్రక్రియ క్షేత్రస్థాయిలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోజువారీగా ఈ ప్రక్రియ అమలును పర్యవేక్షించాలని సబ్ కలెక్టర్లను,ఆర్డీఓను ఆదేశించారు.ఎన్యుమరేషన్ ప్రక్రియకు విద్యాశాఖ పూర్తి సహకారం అందించేలా చూడాలని,ఈ విషయంలో ఎవరైనా నిరాకరిస్తే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలు,గురుకులాలను విరివిగా సందర్శిస్తూ,విద్యార్థులు వసతి,సదుపాయాలను పరిశీలించాలని సూచించారు.వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,అవసరమైన చోట మరమ్మతులు చేపట్టేందుకు వీలుగా నిధులు మంజూరు చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఆరోగ్య వారంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ ఆరవ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారం నిర్వహించడం జరుగుచూన్నదని,ఈ ఆరోగ్య వారాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ దిలీప్ అధ్యక్షతన వారి చాంబర్లో నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ దిలీప్ మాట్లాడుతూ....

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారంలో అన్ని ఆరోగ్య దినోత్సవాలను జిల్లా అధికారుల సమన్వయశీతో విజయవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ఏప్రిల్ ఆరవ తేదీ మొదటి రోజు సోమవారం ఫుడ్ సేఫ్టీ డే నీ నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆహార భద్రతపై అవగాహన,ర్యాలీ,ఉద్యోగులకు జీవన శైలి వ్యాధులపై నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.రెండవ రోజు అయిన ఏప్రిల్ ఏడవ తారీఖున ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బా పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన ర్యాలీ,ఐ డి ఓ సి రూమ్ నంబర్ 201 నందు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.


మూడవరోజు ఏప్రిల్ 8వ తేదీన సేఫ్ మదర్ రోజును నిర్వహించడం జరుగుతుందని ఆరోజు జిల్లా స్థాయి లో గర్భిణీ స్త్రీలు బాలింతలకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

మాతా శిశు మరణాలను తగ్గించడంపై అవగాహన కలిగించడం జరుగుతుంది అన్నారు.నాలుగవ రోజు ఏప్రిల్ 9వ తేదీన హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ,నిర్ధారణ పరీక్షలను కేంద్రకారాగారంలోని ఖైదీలకు,ట్రాన్స్ జెండర్ లకు నిర్వహించడం జరుగుతుందన్నారు.



ఐదవ రోజు ఏప్రిల్ 10వ తేదీన హోమియోపతి,ఆయుర్వేద దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆరోజు కోటగల్లి పద్మశాలి సంఘం నందు యోగ పై అవగాహన,హోమియోపతి మెడికల్ షాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరవ రోజు ఏప్రిల్ 11వ తేదీన డ్రగ్స్ కంట్రోల్,రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ రోజుగా నిర్వహించడం జరుగుతుందని డ్రగ్స్ క్వాలిటీ,అవైలబిలిటీ,రెగ్యులేటరీ కంప్లైంట్స్ ఆఫ్ మెడిసిన్స్ పై అవగాహన ఉంటుందని అన్నారు.

## ఒకప్పుడు హిందూ కార్యక్రమాల్లో ముస్లింలను పిలిచేవాళ్ళు కాదు




రాజేంద్రనగర్,ఏప్రిల్06(నేటి శుభోదయ):ఒకప్పుడు హిందూ కార్యక్రమాల్లో ముస్లింలను పిలిచేవాళ్ళు కాదు,కనిపించేవాళ్ళు కాదు,కానీ గత కొన్ని సంవత్సరాలుగా వంట చేయడానికి,మెహిందీ,కొన్ని చోట్ల మేకప్ లేదా చీర కట్టడానికి ముస్లింలు రావడం వద్దించే వాళ్ళుగా క్రైస్తవులు రావడం తరచుగా చూస్తున్నాము.సోషల్ మీడియాలో ముస్లింలు చేస్తున్న రాక్షసాలు లక్షల సంఖ్యలో వస్తున్నా-ఈ దారుణాన్ని ఆపలేకపోతున్నాం.హిందూ కాంట్రాక్టర్ నే ఎన్నుకుంటున్నారు.వాడి దగ్గర పనిచేసే వాళ్లంతా ముస్లింలు.ఈ పరిస్థితికి కారణం హిందూ పనివాళ్లు 2000 అడిగే చోట ముస్లింలు 1500కి పనిచేస్తున్నారు.హిందువులు సంపాదించే డబ్బులో సగం తాగుడుకు పోతుంది.పనిచేసే శక్తి కోసం తాగుతున్నాడు.కొంతకాలం తర్వాత తాగుడు వల్ల నరాలు చచ్చుబడి,బలం తగ్గి పనే చేయలేకపోతున్నాడు.ఈ విషయాలు హిందువులకు చెప్పేవాళ్ళు లేరు.ఒకరిద్దరు చెప్పినా సమర్థించుకునే తెలివి అపరిమితంగా ఉండడం వల్ల ఆ ప్రయత్నం కూడా చేయడం లేదు.ఒప్పుకున్న పని సక్రమంగా చేయకపోవడం,ఎక్కువ డబ్బులు డిమాండ్ చేయడం,సమయానికి పూర్తి చేయకపోవడం,అవసరానికి కనిపించకుండా పోవడం ఇలాంటి పనికిమాలిన లక్షణాల వల్ల ప్రతిరంగాన్ని ముస్లింలు ఆక్రమిస్తున్నారు. దాంతో హిందువులు ఉచితాలు, అప్పులు, మోసాలు, దోపిడీలు వీటికారణంగా హత్యలకు పాల్పడుతున్నారు.దీన్ని సంస్థాపరంగా మాత్రమే అడ్డుకోగలం లేదా మార్పు తేగలం కానీ వ్యక్తి పరంగా మార్పు అసాధ్యం.మార్పు తెచ్చే సత్తా ఉన్న ఆర్ఎస్ఎస్, విహెచ్పిలు దక్షిణాదిలో విచిత్రంగా ప్రవర్తిస్తూ ముస్లింలను సమర్థించే ప్రేమించే స్థితికి చేరాయి.మా ఊరిలో హిందూ కాంట్రాక్టర్ ఉన్నప్పటికీ ఒక గుడి కల్యాణ మండపం కాంట్రాక్ట్ ఒక ముస్లింకి ఇచ్చారు.వాళ్ళు పనిచేస్తూ గుడిపై ఉమ్మేయడం చూసి మీ పేరేంటి అని అడిగితే ముస్లింలని తెలిసింది.అర్చకుడుని దీని గురించి ప్రశ్నిస్తే-గతంలో మా ఇంటి కాంట్రాక్టు హిందువుకి ఇస్తే పనిసరిగా చేయక ఇబ్బంది పెట్టి గొడవ పడ్డాడు అందువల్ల వేరే ఊరి నుండి ముస్లింని పిలిపించాను అన్నాడు.దాని తర్వాత రెండు ఇళ్ల కాంట్రాక్టు అదే ముస్లింకి వచ్చింది.మూడింటిపై 15 లక్షలు పైగా సంపాదించాడు.హిందువు తాను చేసిన తిక్కపనికి 15 లక్షలు కోల్పోయాడు.క్రమంగా అతనికి పనులు పూర్తిగా ఆగిపోతే--కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటుంది.ఆర్థిక కష్టాలకు తట్టుకోలేక రోజూ 500 హిందూ కుటుంబాలు ఆత్మహత్య చేసుకుంటున్నాయి.దరిద్రం ఏమిటంటే ఎంత చెప్పినా హిందువులకు అర్థం కాదు--బుర్ర పనిచేయదు.మొండితనం తో ప్రతిదాన్ని కోల్పోతున్నాడు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# గానామృతం.. ఆద్యంతం అత్యద్భుతం

**నాగులపల్లి కంట్రీసైడ్ రిసార్ట్స్ లో కార్యక్రమం..**
**జర్నలిస్ట్ కేపీ దంపతుల కోసం శ్రీ సరస్వతి కళా పీఠం సుమధుర గానలహరి..**
**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు, ప్రతాప్ రెడ్డి..**
**విశిష్ట అతిథిగా హాజరైన టాలీవుడ్ నిర్మాత బండ్ల గణేష్**
**బిజెపి నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,**
**మున్సిపల్ చైర్మన్ బస్వం చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ తదితర నేతల హాజరు**
**కార్యక్రమంలో గబ్బర్ సింగ్ టీం నటుల సందడి**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 06:పాట పరవశింపజేసింది.. పాట ఆహ్లాదాన్ని పంచింది.. పాట ఆనందోత్సాహాలలో తేలించింది.. ఒకవైపు గానామృతం.. మరోవైపు సాంస్కృతిక వైభవం.. వెరసి వీక్షకులకు వీనుల విందు చేసింది. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ, శ్యామల దంపతుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సరస్వతి కళా పీఠం ఆధ్వర్యంలో నాగులపల్లి లోని కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో ఆదివారం సాయంత్రం అద్భుతమైన కార్యక్రమం శ్రీకారం చుట్టుకుంది. కార్యక్రమ నిర్వాహకులు రోజా, వేణుగోపాల్ మధిర ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గాయనీ, గాయకులు తమ పాటలతో అలరించారు.. కార్యక్రమాన్ని ఆద్యంతం రక్తి కట్టించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రముఖ శని నిర్మాత బండ్ల గణేష్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు, చౌలపల్లి ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్ బిజెపి నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి, పి వెంకట్రాంరెడ్డిలతోపాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు. హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల నుండి గైని గాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

### పాటల పూతోటలో..

ప్రతి నిమిషం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు ఎన్నో మధుర గీతాలతో అలరించారు. తన ఈల పాటలో రికార్డు సృష్టించిన రోజా మధిర ఈలపాటతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం హిమగిరి సొగసులు.. మురిపించను మనసులు.. అన్న ఘంటసాల, సుశీల గీతంతో హనుమంతరావు, రత్నకుమారి కార్యక్రమం ప్రారంభించారు. ఆ తర్వాత ఎన్నెన్నో మధురమైన గీతాలు కార్యక్రమంలో అలరించాయి. అదేవిధంగా జర్నలిస్టు ఎండి ఖాజాపాషా కేపి కూడా పలు సినీ పాటలను ప్రముఖుల ముందు పాడి అలరించారు. మధురమైన పాత గీతాలతో పాటు కొత్త గీతాలను కూడా ఆలపించడం కార్యక్రమానికి వన్నెను తీసుకొచ్చింది. కొన్ని పాటలకు అభిమానులు వేదిక పైకి వచ్చి నృత్యాలు చేయడం విశేషం. జర్నలిస్ట్ కేపీ పాడిన ఖల్ నాయక్ పాటకు గబ్బర్ సింగ్ టీం వేదిక పైకి వచ్చింది నృత్యాలు చేశారు. జర్నలిస్టు కేపీతో కలిసి చిన్నారి అక్షర పాడిన వెన్నెలైనా చీకటైనా పాటకు వేదికపైనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పాట మొత్తం ఎంతో శ్రద్ధగా విన్నారు. చిన్నారిని ప్రత్యేకంగా వారు అభినందించారు.

### పాటలతో ఇరగదీసిన గైని గాయకులు

షాద్ నగర్ పట్టణంలో రిసార్టులో జరిగిన గానాలహరి కార్యక్రమానికి శ్రీ సరస్వతి కళా పీఠం కు చెందిన గాయని గాయకులు హాజరై మంచి పాటలతో శ్రోతలను ఉర్రూతలూగించారు. ఈలోపాటలతో రోజా మధిర స్వరానికి అందరూ మెచ్చుకున్నారు. ఈలతో పాటల సృష్టించడం ఎంతో గొప్ప కళాని ఎమ్మెల్యే శంకర్ తదితరులు కొనియాడారు. అదేవిధంగా హనుమంతరావు, విష్ణు ప్రియ, ప్రజ్ఞ, ఉదయ భాస్కర్, నిషిజ, రమణి హరి, సుదర్శన్, క్రాంతి, సీనియర్ సింగర్ వెంకటరత్నం, రమాదేవి, జర్నలిస్ట్ కేపీ, చిన్నారి అక్షర, న్యాయవాది మహేందర్ రెడ్డి తదితరులు తమ పాటలతో శ్రోతలను ఆకట్టుకున్నారు.



### కేపీ ది గ్రేట్..

ఒకవైపు జర్నలిస్టుగా, మరోవైపు సేవకుడిగా, ఇంకోవైపు కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాన చాటుతూ జర్నలిస్ట్ ఖాజా అన్నింటా గ్రేట్ అనిపించుకుంటున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్, మాజీ ఎమ్మెల్యేలు ఒక్కని నరసింహులు, ప్రతాపరెడ్డి, బిజెపి నాయకులు అంతే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ ఇతర నాయకులు కొనియాడడం విశేషం. ఇలాంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఎప్పటికప్పుడు జనాలను అలరిస్తున్న కెపి కుటుంబం సకల సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కెపి, శ్యామల దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం తమ పాటలతో అలరించిన గాయని గాయకులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సత్కరించారు. వారి ప్రతిభను ఆయన అభినందించారు.

### అలరించిన అన్షు అండ్ పార్టీ..

ఈ కార్యక్రమంలో భాగంగా కెపి మనవరాలు చిన్నారి అన్షు రఘుకుల తిలకా రారా అంటూ నృత్యం చేసి ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు తమ నృత్యాలతో ఆకట్టుకోవడం విశేషం. డాన్స్ మాస్టర్ అన్వర్ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శన ఇచ్చారు. చివరగా జర్నలిస్టులు, కేపీ సన్నిహిత మిత్రుల ఆధ్వర్యంలో కెపి ,శ్యామల దంపతులకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా శ్రీ సరస్వతి కళపీఠం ఆధ్వర్యంలో కూడా కేపీ దంపతులను సత్కరించారు. అలాగే పెద్ద ఎత్తున తరలివచ్చిన కేపీ అభిమానులు కూడా ఆయనను ఘనంగా సత్కరించడం విశేషం. నియోజకవర్గ స్థాయిలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరంలోని 37వ డివిజన్లో గోరోల్ల గంగామణికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు,డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించబడింది.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ..పేద ప్రజలకు గృహవసతి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ఇలాంటి పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి కొనసాగుతుందని తెలిపారు.గోరోల్ల గంగామణి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,ఆమె కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ టెంట్ హౌస్ శ్రీనివాస్, 39వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ చక్రి దౌలత్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్ గగన్,జనరల్ సెక్రటరీ శంకర్,కార్యనిర్వాహక సభ్యులు బసవ సాయి సన్నీ గౌడ్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యకర్తల త్యాగాల పునాదులపైనే బీజేపీ నిర్మాణం

**:తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే!**
**ఇందూర్ జిల్లా కార్యాలయంలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి,ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ......బీజేపీ కేవలం నాయకుల పార్టీ కాదు,అంకితభావం కలిగిన కార్యకర్తల పార్టీ.సైద్ధాంతిక నిబద్ధతతో పనిచేసే కార్యకర్తల కఠోర శ్రమ వల్లే ఈరోజు బీజేపీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది.కోట్లాది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి అనుక్షణం విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్న ఏకైక పార్టీ మనదే.'ముందు దేశం,తర్వాత పార్టీ,చివరికి నేను' అన్న నినాదంతో బీజేపీ కార్యకర్తలు జాతి నిర్మాణంలో అహర్నిశలు శ్రమిస్తున్నారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన బలమైన పునాదులపై,పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన 'ఏకాత్మ మానవతావాదం',సమాజంలోని చివరి వ్యక్తికి కూడా లబ్ధి చేకూరాలనే 'అంత్యోదయ' సిద్ధాంతాల ఆధారంగా పార్టీ నిర్మితమైంది.అటల్ బిహారీ వాజ్‌పేయి,ఎల్.కే.అద్వానీ లాంటి అగ్ర నేతల మార్గదర్శనంలో ఎదిగి.. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో భరతమాతను 'విశ్వ గురువు'గా నిలిపే పవిత్ర యజ్ఞంలో భాగస్వాములైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఇందూర్ జిల్లాలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రాణత్యాగం చేసిన అమరులను,నక్సలైట్ల అమానుష దాడుల్లో బలైన వీర కార్యకర్తలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.వారి త్యాగాలు పార్టీకి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులర్పించారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేయడం,అధికారంలోకి రావడం తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో స్రవంతి రెడ్డి, పోతన్ కార్ లక్ష్మీనారాయణ,గద్దె భూమన్న, నగ్గోల్ల లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, బద్దం కిషన్,పుట్ట వీరేందర్, జ్యోతి, కార్పోరేటర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎర్రం లింగం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :నందిపేట్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి,విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేసిన నందిపేట్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు,నందిపేట్ గ్రామ సర్పంచ్ ఎర్రం సిలెండర్ లింగం.పిల్లలకు మెనూ ప్రకారం ఆరోగ్యకరమైన,పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.అంతేకాకుండా ఇకనుండి నేను ఎప్పుడైనా పర్యవేక్షణకు వస్తాను అది ఎప్పుడు వస్తానో తెలువదు కాబట్టి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.

## ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే

**- వెయ్యేళ్ల చరిత్రకు నవశకం**
**- ఖిల్లా రోప్ వేకి రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**- ఖమ్మం చరిత్రకు ప్రతీకలా నిలిచిన ఖిల్లా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఖిల్లా చరిత్ర చూస్తే కాకతీయుల కాలంలో.క్రీ.శ 950 సంవత్సరంలో పునాది పడింది.వెలుగుమట్ల గ్రామానికి చెందిన రంగారెడ్డి లక్ష్మారెడ్డి వెల్మారెడ్డి పొలం పనులు చేస్తుండగా నిధి దొరికింది. కాకతీయ ప్రభువు ఆజ్ఞతో ఆ నిధితో కోట నిర్మాణానికి పునాది వేశారు. క్రీ.శ1006 సంవత్సరానికి కోట నిర్మాణం పూర్తి చేశారు.

### - ఖిల్లా ప్రత్యేకతలు

ఖమ్మం ఖిల్లా నిర్మాణ శైలిలో హిందూ శిల్పాలు ఇస్లామిక్ టవర్స్ బౌద్ధ శైలి తో నిర్మాణం చేశారు. నాలుగు చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గోడ ఎత్తు 40 నుంచి 80 అడుగులు, వెడల్పు 15 నుంచి 20 అడుగులతో నిర్మాణం చేశారు. కోటకు పది ద్వారాలు ఉంటాయి వీటిలో పట్టర్ దర్వాజ గా పిలిచే సింహ ద్వారం అతి పెద్దది. కోటకు 60 పిరంగులు మోహరించే సామర్థ్యం కలిగి ఉంది.కోట లోపల నీటి అవసరాలు తీర్చడానికి 60 అడుగులు పొడవు 20 అడుగులు వెడల్పుతో బావి నిర్మాణం జాఫర్ దౌలా పాలనలో నిర్మాణం చేశారు.రాతి మెట్లు వాచ్ టవర్స్ సొరంగ మార్గాలు ఖిల్లా ప్రత్యేకతలు.

### - పాలకులు ఇలా

కాకతీయులు పాలనలో నిర్మాణం చేసిన ఖిల్లా తరువాత ముసునూరి నాయకులు, మెట్టోల నాయకులు, సీతాబ్ ఖాన్ గా మారిన సీతాపతి రాజు కుతుబ్ షాహీలు శ్రీ కృష్ణ దేవరాయలు అసఫ్ జాహీలు పాలన తరువాత 1948 లో భారత ప్రభుత్వం పాలనలోకి చేరింది.

### - వెయ్యేళ్ల చరిత్రకు నవశకం

లా రోప్ వే నిర్మాణం- రోప్ వే నిర్మాణానికి రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల ఉద్యమాల గుమ్మం ఖమ్మం గడ్డ పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లా ఔనత్యం ముందు తరాలకు తెలిసేలా పర్యాటక రంగంలో మకుటంలా నిలిచేలా ఖిల్లా అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.ఖిల్లా పై రోప్ వే నిర్మాణం చేయాలనే పట్టుదలగా ఉన్న మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరాక ఖమ్మం స్థానిక ఎమ్మెల్యే గా మంత్రి తుమ్మల రోప్ వే నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.రోప్ వే నిర్మాణంలో నిష్ణాతులైన రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పనులు అప్పగించారు.తెలంగాణ అర్బన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అండ్ మున్సిపల్ ఫండ్స్ నిధులు 29 కోట్లు స్థంబ్రాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ నుంచి నిధులు మంజూరు చేశారు.నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి.

### - ఖిల్లా పనులు పురోగతిపై సమీక్ష

ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా నిలిచేలా ఖిల్లా రోప్ వే నిర్మాణం చేపట్టినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. హైదరాబాద్ లో రోప్ వే నిర్మాణం చేస్తున్న కంపెనీ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ రంజిత్ పక్రాసీ కి మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

### - ఖమ్మం పర్యాటక రంగంలో మంత్రి తుమ్మల ముద్ర

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాలేరు నుంచి పర్ణశాల వరకు, పర్యాటక రంగంలో తనదైన ముద్ర వేశారు మంత్రి తుమ్మల ఖమ్మం శాసనసభ్యుడు గా తన సొంత నియోజక వర్గంలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు మంత్రి తుమ్మల. ఖిల్లా రోప్ వే నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి ఐకాన్ గా మారుతుందని, స్థానికులే కాకుండా ఖమ్మం నగరానికి వచ్చే పర్యాటకులకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న కోట చూడటమే కాకుండా రోప్ వే ప్రయాణం ఎంతో ఉత్సాహంగా మారుతుందని పర్యాటక ప్రియులు రోప్ వే జర్నీ కోసం ఎదురు చూస్తున్నారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణం తలపెట్టిన మంత్రి తుమ్మల పై పర్యాటక ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేశ అభివృద్ధిలో బిజెపి పార్టీ కృషి

**గట్టుఇప్పలపల్లిలో ఘనంగా47 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం**
**-సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్**



నేటిశుభోదయ: తలకొండపల్లి: భారతీయ జనతా పార్టీ 47 ఆవిర్భావ దినోత్సవాన్ని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.గట్టు ఇప్పలపల్లి గ్రామ.బీజేపీ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్.పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దుబ్బ మల్లేష్. మోకురాల మల్లేష్. కొండమోని.రాజశేఖర్,మండల యాదగిరి. దేశముని ఈదమయ్య.బక్కుల్ .కళ్యాణ్ కర్ సాయిరాం.ఎట్టి రాజు. భాస్కరాచారి.శివశంకర్,శ్రీనివాస్ రెడ్డి. ఆంజనేయులు.కొమరియా .ఆలూరి సురేష్ .శ్రీకాంత్.సాయిరాజు.అంజి. ప్రశాంత్.లింగం. బిజెపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రముఖ నటి సుభాషిని ఆత్మహత్య



తమిళనాడు, హైదరాబాద్, నేటి శుభోదయ ::: తమిళ బుల్లితెరపై తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న నటి సుభాషిణి (36) బలవన్మరణానికి పాల్పడటం సినీ వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని నింపింది. చెన్నైలోని పోరూరులో ఉన్న ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. శ్రీలంకకు చెందిన సుభాషిణి, బెంగళూరుకు చెందిన పిప్పిన్‌ను వివాహం చేసుకున్నారు. వృత్తిరీత్యా షూటింగ్‌ల కోసం ఆమె చెన్నైలో ఒంటరిగా నివసిస్తుండగా, భర్త బెంగళూరులో ఉంటున్నారు.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, ఆదివారం రాత్రి సుభాషిణి తన భర్త పిప్పిన్‌తో వీడియో కాల్‌లో మాట్లాడారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ గొడవతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె, వీడియో కాల్ ముగిసిన వెంటనే ఈ దారుణ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. భర్తతో ఉన్న కుటుంబ కలహాలే ఆమె ఆత్మహత్య కు ప్రధాన కారణమని ఆమె స్నేహితులు కూడా పోలీసులకు తెలిపారు. సుభాషిణి కేవలం నటిగానే కాకుండా సోషల్ మీడియాలో కూడా ఎంతో చురుకుగా ఉండేవారు. తమిళంలో సూపర్ హిట్ అయిన 'కయల్' సీరియల్ ద్వారా ఆమె మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పలు సినిమాల్లో కథానాయికగా కూడా నటించిన ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. నిరంతరం షూటింగ్‌లతో బిజీగా ఉంటూనే, వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒత్తిడి ని భరించలేక ఆమె తను వు చాలించడం అభిమా నులను కలిచివేస్తోంది. ఘటన గురించి సమాచారం అందుకున్న పోరూర్ పోలీసులు వెంట నే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించి, అనుమానా స్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఆమె సెల్ ఫోన్ డేటాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నా రు. వీడియో కాల్‌లో అసలు ఏం జరిగింది? ఏ విషయమై గొడవ పడ్డారు? అనే కోణంలో పోలీసులు పిప్పిన్‌ను కూడా విచారించే అవకాశం ఉంది. మంచి భవిష్యత్తు ఉన్న నటి చిన్న వయసులోనే అర్ధాంతరంగా తనువు చాలించడం పట్ల తమిళ చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఆమె భర్తను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## టిఎంసి కి గట్టి పోటీ ఇవ్వనన్న బిజెపి

పశ్చిమ బెంగాల్ , నేటి శుభోదయ ::: పశ్చిమ బెంగాల్‌లో 2026 అసెంబ్లీ ఎన్నికల రాజకీయ సమరం మరింత ఉత్కంఠ భరితంగా మారుతోంది. తాజా సర్వేలు రాష్ట్రంలో అధికార పోరాటం మరింత కఠినంగా ఉండబోతుందని స్పష్టం చేస్తున్నాయి.

ఒక వైపు నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) మరోసారి అధికారాన్ని కాపాడుకోవడానికి సిద్ధమవుతుండగా, మరోవైపు భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఈసారి గెలుపే లక్ష్యంగా బలంగా పోటీకి దిగుతోంది.సర్వేలు సూచిస్తున్న దాని ప్రకారం తృణమూల్ కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం ఉన్నప్పటికీ, గత ఎన్నికలతో పోలిస్తే భారతీయ జనతా పార్టీ గణనీయంగా తన స్థాయిని పెంచుకుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు బిజెపి ప్రభావం విస్తరించడం ఈ ఎన్నికల్లో ప్రధాన అంశంగా మారింది.

ఇక తృణమూల్ కాంగ్రెస్ మాత్రం సంక్షేమ పథకాలు, మహిళా ఓటర్ల మద్దతు, వ్యక్తిగత ఇమేజ్‌తో తన బలాన్ని నిలబెట్టుకుంటోంది. అదే సమయంలో ప్రతిపక్ష ఓటును ఏకీకృతం చేయడం భారతీయ జనతా పార్టీకి కీలక సవాల్‌గా మారింది.మొత్తం మీద ఈసారి పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ఒక వైపు ఆధిక్యం ఉన్నా, మరో వైపు గట్టి పోటీ ఉన్న హై వోల్టేజ్ ఫైట్ గా మారాయి. చిన్న స్వింగ్ కూడా ఫలితాలను పూర్తిగా మార్చే అవకాశం ఉన్నందున, తుది తీర్పు పూర్తిగా ప్రజల చేతుల్లోనే ఉంది.

## మహిళా కౌన్సిలర్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**అన్వర్ అసభ్య ప్రవర్తన పై చర్యలు తీసుకోవాలి**
**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయ పై దాడి చేసిన అన్వర్ ను కఠినంగా శిక్షించి మరోసారి మహిళల వైపు కన్నెత్తి చూడకుండా అసభ్య ప్రవర్తన ప్రవర్తించకుండా చర్యలు తీసుకోవాలని వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు.

సోమవారం కౌన్సిలర్ ముళ్లపాటి విజయ ను డాక్టర్ కాపా చంద్రకళ మహిళా కౌన్సిలర్లు వేముల శ్రావణి, చింత నిప్పు సులోచన ,ఉండ్రు వరలక్ష్మి తో కలిసి మాట్లాడుతూ వార్డులో అమృత్ పథకం కింద త్రాగునీటి సరఫరా కోసం అభివృద్ధి పని లో భాగంగా పైపులై నిర్మాణం జరుగుతుంటే నిర్మాణ పనుల వద్దకు పర్యవేక్షణకు వెళ్ళిన కౌన్సిలర్ విజయ పై అసభ్యంగా ప్రవర్తించిన అన్వర్ ఒక మహిళా అని చూడకుండా అసభ్యంగా సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన తీరు అక్కడున్న ప్రజలు ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించారు, అభివృద్ధి పనులను అడ్డుకోవడమే కాకుండా మహిళపై దాడి చేసి కాలు ప్యాక్చర్ కి కారణమైన వ్యక్తిపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు పెద్దపిట చేస్తుంటే అలాంటి మహిళలను గౌరవించాల్సింది పోయి మహిళలపై దాడులకు పాల్పడుతూ అసభ్య ప్రవర్తన చేయడం సిగ్గుచేటని అన్నారు. అతనిపై అతనితో పాటు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు మహిళలు మహిళలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,గృహ ప్రవేశ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరమని,ప్రతి అర్హత కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్కోల్ సర్పంచ్ సంద్ర లత శంకర్,ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి,కొండాపూర్ గ్రామ సర్పంచ్ నిరేటి మానస శ్రీధర్,యువ నాయకుడు కిషోర్ గౌడ్,గడ్కోల్ గ్రామ వార్డ్ మెంబర్లు పాప గంగారెడ్డి,తలారి హేమంత్,కొమ్మటి గంగాధర్,గొల్ల లింబయ్య,కలిగోట నర్సారెడ్డి,కామారెడ్డి సంతోష్,లింగంపల్లి పోచయ్య,తలారి శ్రీనివాస్,కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల బుచ్చన్న,సర్పంచ్ తండా సర్పంచ్ శోభా జీవన్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు గౌస్,అగుల జగన్,ఇషాక్,సామెల్,తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :సిరికొండ మండలం మూషీర్ నగర్ గ్రామానికి చెందిన పిపావత్ మాలన్ బాయి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని,నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులైన పిపావత్ నరేష్,జగన్,సురేష్‌లను కలుసుకొని వారికి ధైర్యం చెప్పడం జరిగింది.అలాగే అదే గ్రామానికి చెందిన బట్టు హరియా నాయక్ మరణించిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులైన బట్టు కృష్ణ,బట్టు అంజి,ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్,గడ్కోలు గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి,ముషీర్ నగర్ ఉప సర్పంచ్ ధోని మోహన్,కిషోర్ గౌడ్,పాప గంగారెడ్డి,ముషీర్ నగర్ మాజీ ఎంపీటీసీ బట్టు నౌసిలాల్,మాజీ సర్పంచ్ దరియా నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ మలావత్ గజన్ లాల్,సర్పంచ్ తండా సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్,కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్,ఆకుల జగన్,అఖిల్,భాస్కర్ రెడ్డి,సామేలు,ఇషాక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :సోమవారం నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## ఆన్లైన్ మూల్యాంకనం పై అవగాహన సదస్సు



ఖమ్మం, ఎడ్యుకేషన్, నేటి శుభోదయ ::: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని అన్ని జిల్లాల్లో డిగ్రీ పరీక్షల మూల్యాంకనం ఆన్లైన్ ద్వారా నిర్వహించనున్నారు. ఇందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల అధ్యాపకులకు సోమవారం ఖమ్మం నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరీక్షా నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఆదేశాల మేరకు పర్సనల్ కంట్రో కంట్రోలర్లు డి తిరుమల దేవి పి వెంకటయ్య హాజరయ్యారు. వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపకులకు ఆన్లైన్లో మూల్యాంకనం ఏ విధంగా చేయాలి దానిపై ప్రొజెక్టర్ ద్వారా తెలియజేశారు. ఇందుకుగాను వెబ్ ఆప్షన్ ఆన్లైన్ కమిటీ సభ్యులు డెమో ద్వారా అధ్యాపకులకు వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మూల్యాంకనం వల్ల ఉత్తమ ఫలితాలు సాధించడంతోపాటు తృత కల్తిన తప్పిదాలు తావు లేకుండా ఫలితాలు ఇవ్వడానికి సాధ్యమవుతుందని అడిషనల్ కంట్రోలర్లు తిరుమల దేవి, వెంకటయ్య తెలిపారు. కేవలం డిగ్రీనే కాకుండా యూనివర్సిటీల పరిధిలో జరిగే అన్ని పరీక్షలు ఇకపై ఆన్లైన్ ద్వారానే నిర్వహించేందుకు యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సరస్సులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాల సంబంధించిన అధ్యాపకులు బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలపై సిసిఎస్ మెరుపుదాడి - వాహనాలు స్వాధీనం

: పోలీస్ కమీషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది అక్రమ మొరం తవ్వకాలపై మెరుపుదాడి నిర్వహించారు.నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న 3 టిప్పర్లు,2 జెసిబి లు,1 ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకి అప్పగించినట్లు అధికారులు తెలిపారు.అక్రమ తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

## ఉర్దూ విభాగంలో ఏప్రిల్ 8 న వర్క్‌షాప్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :తెలంగాణ విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగంలో "ఉర్దూలో పరిశోధన కళ - ఆధునిక అవసరాలు" అనే శీర్షికతో ఒకరోజు వర్క్ షాప్ బ్రోచర్ను వైస్ ఛాన్సలర్ టి.యాదగిరి రావు,రిజిస్ట్రార్ యం.యాదగిరి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్ ఖవి,కో -కన్వీనర్ డాక్టర్ గుల్ రానా పాల్గొన్నారు.

## అల్లీపురం లో కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభం



ఖమ్మం, నేటి శుభోదయ ::: సోమవారం వి వి పాలెం సొసైటీ నుంచి అల్లిపురం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్ర సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది . దీనికి గాను అల్లిపురం, కొత్తగూడెం, గొల్లగూడెం, పుట్టకోట, రుద్రమకోట, దంసలాపురం రైతుల పాల్గొనడం జరిగింది. మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ గంగాధర్, వి వెంకటాయపాలెం పర్సనల్ ఇంచార్జ్ ఉషశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఏవో కిషోర్, ఏఈఓ, కార్పొరేటర్ రావూరి కరుణా సైదుబాబు, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై యువకులు బిజెపిలో చేరిక

తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్ 6(నేటి శుభోదయ):భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి పార్టీ వైపు యువత మగ్గుచూపుతోందని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హైదర్గూడ డివిజన్ ఉప్పరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు 50 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,వీరేంద్ర గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న వివిధ సంస్కరణలు అభివృద్ధిని చూసి మిగతా పార్టీలో ఉన్న యువకులు భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం సంతోషకరమని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం 47 స్థాపన దివస్

**భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఆవరణలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ:తోకల శ్రీనివాస్ రెడ్డి.**



రాజేంద్రనగర్,ఏప్రిల్06(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ (భాజపా),భారతదేశంలోని ప్రముఖ జాతీయస్థాయి రాజకీయపార్టీలలో ఒకటి.1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధికసంఖ్యాక వర్గ మత సాంఘిక,సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది.సాంప్రదాయ సాంఘిక నియమాలు,దృఢమైన జాతీయరక్షణ దీని భావజాలాలు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి పునాది వేస్తుందని రాజేంద్ర నియోజకవర్గం కంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.డివిజన్ పరిధిలోని కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో అదేవిధంగా డివిజన్లోని బాబు రెడ్డి నగర్ మైలార్దేపల్లి విలేజ్ లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రాజగోభుపాల్ గౌడ్ డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొని జండా ఆవిష్కరించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా ఈ



సందర్భంగా ముఖ్య అతిథులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..శ్యామాప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై..దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి..పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ఆచరిస్తూ..అటల్,అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శనంలో..అమిత్ షా,జేపీనాడ్డా నాయకత్వంలో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి.నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాతను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అభిమానులకు మద్దతుదారులకు వారు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నాగరగూడెం మల్లా రెడ్డి,జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్,విజయ్ కుమార్,సీనియర్ నాయకులు జోగి రవి,రావుల భాస్కర్,బొమ్మరాజు నరసింహ,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్,మైలేర్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి,మాజీ అధ్యక్షులు అడికే జనార్దన్,పార్టీ సీనియర్ నాయకులు అడికే మహేందర్,సంతోష్ గౌడ్,బల్ల శ్రీనివాస్,శంకర్ రెడ్డి,వల్లూరి శ్రీనివాస్,గూడూరి అధ్యక్షుడు పాండు యాదవ్,రావుల భాస్కర్,మాజీ డివిజన్ తలారి చిన్న,బబ్లూ,శ్రీకాంత్ రెడ్డి,రాజ్ కుమార్,ఉడుత లక్ష్మీ,జయంతి,భారతి,అంజమ్మ,శ్రవణ్ కుమార్,ఎన్ను శంకర్ రెడ్డి,మజార్,ఎండి షకీల్,రాజేష్,అంజి,శ్రీకాంత్ రెడ్డి,రామారావు,చంద్రశేఖర్,పుస్తకాల నందు,జోగు శ్రీనివాస్,గంజి అంజి,బొల్లా రామకృష్ణ,నర్సింహ గుప్తా,రమేష్,బసం రమేష్,తదితర కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పెదోడి పై పోలీస్ జులుం, ఇది ఒకరకంగా కర్ర పెత్తనమే

**అన్నదాతాలను కన్నీరు పెట్టిస్తున్న ఖమ్మం ఇంజనీరింగ్ విభాగం అధికారులు**

**ఉసురు తగలడం ఖాయమంటున్న బాధితులు**

**గంగమ్మ గుడి ఎస్టిపి డ్రైనేజీ పనులపై కలెక్టర్ కు వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పెదోడిపై పోలీసు జులుం చూపించిన సంఘటన సోమవారం ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. ఇది ఒక రకంగా కర్ర పెత్తనమే అని చెప్పక తప్పదు. అన్నదాతలకు న్యాయం చేయాల్సిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఖమ్మం నగరంలో కాలువల నిర్మాణం పేరుతో కన్నీళ్ళు తెప్పించిన సంఘటన ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారుతోంది. రైతులను ఇబ్బందులకు గురి చేసిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించిన జాడలు కనిపించికపోవడం శోచనీయం. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరం 16వ డివిజన్ పరిధిలోని గంగమ్మ గుడి ప్రాంతంలో జరుగుతున్న ఎస్టిపి డ్రైనేజీ పనులపై అభ్యంతరం చెబుతూ స్థానికులు గ్రీవెన్స్ డే లో సిపిఐ నాయకులు వరద నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వరదా నరసింహారావు మాట్లాడుతూ గంగమ్మ గుడి పక్క నుండి రావలసిన ఎస్టిపి పైపులైను శ్రీరామ్ నగర్ రోడ్డు నెంబర్ 13 లో ఉన్న ఇండ్లు మధ్య నుండి కొంతమంది అధికారులు , ప్రజాప్రతినిధులు ప్రభావంతో అధికారులు పనులలో మార్పులు చేసి కావాలనే తమ ఇండ్లు మధ్యన పైపులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ పైపులైను నిర్మాణాలను మార్చడంతో 16వ డివిజన్లోని రోడ్డు నెంబర్ 13 లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర మనస్తాపం చెంది ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికే నిర్మించుకున్న ఇళ్ల మధ్య నుండి డ్రైనేజీ పైపులైను పోవటంతో తమ ఇల్లు కూలిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పైపులైను లకారం డ్రైనేజీ కాలువ పక్క నుండి దంసలాపురం చెరువులో కలిపేందుకు నిర్మిస్తున్న ఎస్టిపి పైపులైను గంగమ్మ గుడి వరకు వచ్చి అక్కడ నుండి కొంత దూరం కొనసాగుతూ పొలాల మధ్య నుండి నివాసం ఉంటున్న ఇళ్ల మధ్య నుండి వెళ్ళటం అధికారులు కావాలనే ఇలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ టి పి డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు జరిగే పనులను వెంటనే ఆపివేయాలని కలెక్టర్ కి విన్నవించారు. ఇండ్ల మధ్య జరుగుతున్న పనులలో పెద్దపెద్ద బండరాళ్లను బాంబులు పెట్టి పేలుస్తున్నారని దీంతో సమీపంలోని ఇండ్లు బీటలు వారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్న పాత కాలువ ద్వారా పైపులైను వేసినట్లయితే ఎవరికి కూడా నష్టం వాటిల్లదని అన్నారు. పాత మార్గం ద్వారా నిర్మించితే ఆ సమీపంలోని భూస్వామి తమ భూమి కోల్పోతాడని దానినీ మార్చి తమ ఇళ్ల మధ్యలోకి తీసుకురావడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఎవరికి నష్టం వాటిల్లకుండా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గతంలో ఉన్న కాలువ ద్వారా పైపులైను పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో బాధితులు బుంగ వెంకటరమణ, వాసం వీరభద్రం, స్థానికులు తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఈ కాలువ ఓ భూస్వామి తన భూమిలోకి రాకుండా అడ్డుకొని తనకు నచ్చిన రీతిలో కాలువ నిర్మాణం చేస్తే పెద్ద మొత్తంలో డబ్బును ఎర్ర చూపి రైతులకు, పెద వర్గాలకు అడుగు అడుగున అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ విషయం లో ఓ జిల్లా స్థాయి అధికారి రాష్ట్ర మంత్రిని సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే తమకు అనుకూలంగా వ్యవహరిస్తూ న్యాయం చేయాలని కోరుతున్నారు.






నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
మంగళవారం - 07 - ఏప్రిల్ - 2026

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

### అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.

### ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..

పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది.

### పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# బాహుబలి 2 ని టచ్ చేయడానికి ధురంధర్ పోరాటం?





రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన -ధురంధర్ 2: ది రివెంజ్- బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 1,500 కోట్ల మార్కును దాటి రికార్డుల వేటను కొనసాగిస్తోంది. అయితే భారతీయ సినిమా చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిన బాహుబలి 2, దంగల్ వంటి చిత్రాల లైఫ్ టైమ్ కలెక్షన్లను చేరుకోవడానికి ఈ సినిమా ఇంకా కష్టపడాల్సి ఉంది. ప్రస్తుతం ఈ చిత్రం వసూళ్ల పరంగా నెమ్మదించినా.. ఫర్వాలేదనిపించే వసూళ్లతో ముందుకు సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం... ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సరికొత్త చరిత్ర సృష్టించింది. దాదాపు తొమ్మిదేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉన్న -బాహుబలి 2- రికార్డును ఇది అధిగమించింది. అమెరికాలో బాహుబలి 2 సాధించిన 20.80 మిలియన్ డాలర్ల వసూళ్లను -ధురంధర్ 2- కేవలం రెండు వారాల్లోనే దాటేసి 24.39 మిలియన్ డాలర్ల పైచిలుకు వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఓవర్సీస్ మార్కెట్లో భారతీయ సినిమా సత్తాను చాటిన ఈ విజయం పరిశ్రమలో హాట్ టాపిక్గా మారింది. తన సినిమా రికార్డును ధురంధర్ 2 బ్రేక్ చేయడంపై -బాహుబలి- నటుడు రానా దగ్గుబాటి సానుకూలంగా స్పందించారు. రికార్డులు తిరగరాయడం పరిశ్రమ అభివృద్ధికి సంకేతమని రానా పేర్కొన్నారు. ఒక దశాబ్దం తర్వాత అయినా సరే ఈ స్థాయిలో వసూళ్లు రావడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. భారతీయ సినిమా సాధిస్తున్న ఈ విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మన కథలు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో అగ్రస్థానానికి చేరాలంటే ధురంధర్ 2 ముందు పెద్ద లక్ష్యాలే ఉన్నాయి. ఇది -పుష్ప 2- (రూ. 1742 కోట్లు) రికార్డును టచ్ చేయాల్సి ఉంది.

తర్వాత బాహుబలి 2 (రూ. 1820 కోట్లు) రికార్డులను అధిగమించాలంటే ఇంకా సుమారు 320 కోట్ల రూపాయలు రాబట్టాలి. ఒకవేళ అమీర్ ఖాన్ దంగల్ సాధించిన రూ.2,070 కోట్లు ఆల్ టైమ్ రికార్డును సవాలు చేయాలంటే మరో 500 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం థియేట్రికల్ రన్ నెమ్మదించిన నేపథ్యంలో ఈ లక్ష్యాలను చేరుకోవడం ఆసక్తికరంగా మారింది. స్థానిక కథలకు గ్లోబల్ అప్పీల్ ఉంటుందని రానా ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కొరియన్ సినిమాల తరహాలో భారతీయ దర్శకులు కూడా తమ సంస్కృతిని ప్రతిబింబించేలా అత్యుత్తమ సినిమాటిక్ లాంగ్వేజ్ను ఉపయోగించాలని రానా పిలుపునిచ్చారు. సినిమాలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా చరిత్రను కూడా ప్రతిబింబిస్తాయని మన స్థానిక కథల్లో ఉండే మానవీయ కోణమే ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని రానా వివరించారు.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!

తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ 'ఇస్మార్ట్' పిల్లా, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.



### బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. "బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా" అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

### నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:

కన్నడ సోయగం అయిన నభా, 2018లో 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

### ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన 'డార్లింగ్' చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.

### స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:



ప్రస్తుతం నభా నటేష్ 'స్వయంభు', 'నాగబంధం' మరియు 'ట్రైసన్ నాయుడు' వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి.ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

### ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:



యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.

# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!




సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..





### వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్:

రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది.



### రత్తాలు క్రేజ్.. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్:

తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది.

### ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం:




రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం.

### సోషల్ మీడియా క్వీన్:

మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎఫ్బిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన డేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.